honeybee.org
Vol-12 Issue-4
వెల : రూ. 20/-

సంపుటి 12 సంచిక 4 మే - జూన్ 2024

# పల్లెసృజన

www.pallesrujana.org

## గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక












ప్రేరణ గొలిపే కథ

# విజ్ఞురాలైన మహిళ – విలువైన రాయి



జ్ఞాన సంపన్నురాలైన ఒక వృద్ధ మహిళ ఒంటరిగా ప్రయాణం చేస్తోంది. పర్వతాల మధ్య ప్రయాణం చేస్తూ ఉండగా, సెలయేరులో ఆమెకి ఒక అత్యంత విలువైన రాయి దొరికింది. దానిని ఆమె తన సంచిలో వేసుకుని ప్రయాణం కొనసాగించింది. మరునాడు ఆమెకి ఒక ఆకలిగొన్న ఇంకొక ప్రయాణీకుడు కలిశాడు. అతని ఆకలిని గ్రహించిన ఆమె తన సంచిలోని కొన్ని ఆహార పదార్థాలను అతనికిచ్చింది. అప్పుడే అతను ఆ సంచిలోని విలువైన రాయిని గమనించాడు. ఆకలి తీర్చుకున్నాక ఆ ప్రయాణీకుడు ఆ విలువైన రాయిని తనకివ్వమని అడిగాడు. ఆమె నిస్సంకోచంగా ఆ రాయిని తీసి అతనికి ఇచ్చేసింది. పరమానంద భరితుడైన ఆ ప్రయాణీకుడు తనకి జీవిత కాలం సరిపోయే ధనం దొరికింది అన్న ఆనందంతో తన ప్రయాణం కొనసాగించాడు. కానీ కొద్ది రోజుల తర్వాత అతను వెతుక్కుంటూ ఆమె దగ్గరికి వచ్చి అమ్మా, ఈ విలువైన రాయిని నీవే తిరిగి తీసుకో అని ఇచ్చేసాడు.

“అదేంటి బాబూ, ఇంత విలువైన వస్తువు నీకు ఇస్తే వద్దని తిరిగి ఇచ్చేస్తున్నావు?” అని అన్నది. దానికతను “అమ్మా నేను ఈ నాలుగు రోజులూ తీవ్రంగా ఆలోచించా, నాకు తెలుసు మీరిచ్చిన రాయి ఎంతో విలువైనది. కానీ, అంతకన్నా విలువైందేదో మీ దగ్గర ఉంది. అది కావాలని వచ్చానమ్మా” అని అడిగాడు. దానికామె “నా దగ్గర విలువైందేముంది నాయనా” అన్నది. దానికతడు ఆమెకు నమస్కరిస్తూ “తల్లీ, ఇంత విలువైన రాయిని నేను అడగ్గానే మరో ఆలోచన లేకుండా వెంటనే తీసి నాకిచ్చేసావే, ఆ గుణం నాకు ప్రసాదించు” అన్నాడు.

మనమందరం అటువంటి గుణం పొంద గలిగితే ప్రపంచం మరోలా ఉంటుంది కదా!

– హనీబీ 35(1) జనవరి – మార్చి 2024 నుంచి

స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

సంపుటి-12 సంచిక - 4 మే - జూన్ 2024

# పల్లెసృజన

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్– 500 094.
ఫోన్ : 040–40253096, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం**

సంపాదకులు :
**జమ్మలమడక శశిమోహన్**

ఉప సంపాదకులు :
**పల్లె వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త**
**పి. చంద్రకాంత్ శర్మ**
**జాగర్లమూడి దుర్గాప్రసాద్**
**జమ్మలమడక శ్రీకర్**
**డా. కల్పనా శాస్త్రి**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail : narendragrafixhyd@gmail.com

**Rs. 200/-**
**for 1 year Subscription**

## ఈ సంచికలో.....

* మొక్కలు నాటడంలో కష్టాన్ని అంతర్గతం చేసుకున్న రైతు ఇన్నోవేటర్ విశ్వనాథ రాజు - 4
* గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి కోతులు రాకుండా మనం చెయ్యాల్సిన పని - 7
* గ్రామీణ యువత కోసం 'కడివెండి మహిపాల్ చారి' మరో ఇన్నోవేషన్ ఎలక్ట్రిక్ బైక్ ట్రాలీ - 8
* జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు - 10
* పునాది స్థాయి ఇన్నోవేషన్లతో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి - 13
* 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు - 18
* ప్రయోగాల ప్రభాకర్ మరో సృష్టి 'పసుపు ఉడికించే కుక్కర్' తక్కువ ఖర్చు - తక్కువ సమయం - ఎక్కువ నాణ్యత - 19
* పల్లె జ్ఞానం - 21
* ఇన్నోవేష్ల భీష్మ పితామహ "అబ్దుల్ ఖాదర్ నాదకట్టిన్"ను వరించిన 'పద్మశ్రీ' - 24
* ఎన్ఐఎఫ్ వారి 'ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' (ఫైన్-2023) పురస్కారాలు - 26
* ఆయుర్వేద జ్ఞాన మథనం - 29
* జాజి జ్ఞానం - వెయ్యి మొక్కల సంస్కృతం మరియు తెలుగులో పేర్లు - 31
* స్పందన - 32

కవర్ లోపలి పేజీల్లో ...
ప్రేరణ గొలిపే కథ : విజ్ఞురాలైన మహిళ – విలువైన రాయి

మధ్య పేజీలో :
మే – జూన్ 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాలు

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix**, 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. –500094. Telangana State, Editor : **J. Sesimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Nam Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# రైతుల పంటలు - వన్య మృగాలు

'పల్లెసృజన' కొనసాగిస్తున్న కార్యక్రమాల్లో "చిన్న శోధయాత్ర" అతి ప్రధానమైనది. యాత్రికులు మూడు రోజులు గ్రామాల్లో ఉండటం, ప్రకృతితో, పల్లె ప్రజలతో మమేకం కావడం, వ్యక్తిగతంగా, సామూహికంగా చర్చలు జరపడం, ఎన్నో కొత్త విషయాలను ఈ చర్చల ద్వారా అవగాహనకై ప్రయత్నించడం, ప్రకృతిలోనే మూడు రోజులు నిరంతరంగా గడపటం ఒక నూతన అనుభూతిగా యాత్రికులకు చెప్పలేని ఆనందం కలగటం - ఇలాంటి అనుభవాలతో గ్రామాల్లో - ప్రకృతిలోని సత్యాలను, వాస్తవాలను చూసి, అర్థం చేసుకుని, అనుమానాలు తీర్చుకుని యాత్రికులు జ్ఞానవంతులు అవుతున్నారు. 2011వ సంవత్సరం నుండి జూన్ 2024 వరకు 48 చిన్న శోధయాత్రలు తెలుగు రాష్ట్రాలలో నిర్వహింప బడ్డాయి. ప్రతి మూడు నెలలకు ఒక యాత్ర జరుగుతుంది. అందరూ పాల్గొనవచ్చు. వివరాలకు https://pallesrujana.org/ చూడండి లేదా 9866001678 తో సంప్రదించండి.

ప్రధానంగా ఖమ్మం, నిజామాబాద్, అన్నమయ్య కామారెడ్డి జిల్లాల్లో చేపట్టిన చిన్న శోధయాత్రల్లో రైతులను, గ్రామస్తులను, పంటలను వన్యప్రాణులు ముఖ్యంగా అడవి పందులు, కోతులు, జింకలు గందరగోళం చేస్తున్నాయి. సాఫీగా నడిచే వారి జీవితాల్లో ఈ జంతువుల ఆగమనంతో జీవన సరళిని, పంటల రకాలను, పెంచడం/ కొనడం అనే నిర్ణయాలను తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కోతుల బెడద వల్ల గ్రామాల్లో కూరగాయలను పెంచడం మానేశారు. పిల్లలను ఒంటరిగా పంపించడం, ఆడుకోవడానికి రక్షణ లేకపోవడం, కోతులు గ్రామస్తులపై అకారణంగా దూకడం - ఇలా అన్ని రకాలుగా బాధ పెడుతున్నాయి. గ్రామ ప్రజల జీవితం కోతుల ఆగమనంతో అస్తవ్యస్తమవుతోంది. ఎల్లప్పుడు ఏదో భయంతో, అనుమానంతో, అస్థిరంగా జీవించడం గ్రామ ప్రజలకు తప్పనిసరి అయ్యింది. ఎంత విడ్డూరం. చింతించాల్సిన విషయం కదా!

ఇక పోతే అడవి పందులు అన్ని రకాల పంటలను నాశనం చేస్తాయి. వీటిని రాకుండా చేయడానికి గ్రామ ప్రజలు, వ్యవస్థ ఎన్నో రకాల పరిష్కారాలను అమలులో పెట్టినా, పూర్తిగా విజయవంతం కాలేదు. గెట్లు వెంబడి చీరలు కట్టడం, చప్పుళ్ళు చేయడం, కరెంట్ షాక్ ఇవ్వడం, రకరకాల జంతువుల అరుపులను అనుకరించడం, గన్నులను ప్రయోగించడం లాంటివన్నీ రైతులు వారికి అనుకూలంగా ఉండేవి వాడుతున్నారు. విజయం తాత్కాలికమే. పల్లెసృజన పత్రికల్లో పై పరిష్కారాలను ప్రచురించడం జరిగింది. వీటిలో అతి ముఖ్యమైనది ఖమ్మం జిల్లా ఇన్నోవేటర్ నరసింహారావు గారి పరిష్కారం (పల్లెసృజన .... జ) అద్భుతంగా, పక్కాగా పనిచేయడం వల్ల వందల కొద్ది రైతులు అడవి పందుల బెడద లేకుండా హాయిగా ఉన్నారు. నరసింహారావు గారు (ఫోన్ : ...) తన ప్రయోగాలను కోతులను, జింకలను పారద్రోలడానికి కూడా విస్తరిస్తున్నారు. త్వరలో శుభవార్త రావాలని కోరుకుంటున్నాం. వచ్చిన వెంటనే మీ అందరికి తెలియజేస్తాం.

జింకల బెడద కూడా చాలా గ్రామాల్లో ఎక్కువవుతోంది. ఇవి పొలంలోకి రావడం వల్ల తినేది తక్కువ, పంటకు నష్టం ఎక్కువగా ఉంటుంది. చట్టప్రకారం వాటిని గాయపరచడం, చంపడం నేరం. అందువల్ల రైతులు ఏమి చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

కోతులు, జింకలు, అడవి పందులు .... ఇవన్నీ వన్య ప్రాణులు. మరి ప్రజావాసాలకు



ఎందుకు వస్తున్నాయి? దీనిపై చర్చ జరగాలి. ముఖ్యంగా అడవికి దగ్గరగా ఉన్న గ్రామాల్లో వీటి బెడద ఎక్కువగా ఉన్నది. దీనికి ప్రధాన కారణం - అడవుల్లో ఈ జంతువులకు ఆహారం కరువైంది. అడవుల్లో వాటికి కావలసిన దుంపలు, పండ్లు, నీళ్ళు దొరకడం తగ్గిపోతున్నది. అడవులు పెంచాలన్న ప్రాజెక్టులో పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప, జంతువులను వనాలకు పరిమితం చేయడానికి తగిన కార్యక్రమాలు చేపట్టడం లేదు. మనుషులు చెట్లు నాటితే అది తోట అవుతుంది. పక్షులు, జంతువులు విత్తన విసర్జన చేస్తే అది అడవి అవుతుంది. అడవుల్లోని పండ్లు, దుంపలు తిని వాటి విత్తనాలను విసర్జన చేసే అవకాశం అటవీ అధికారులు అడవుల్లో కల్పించాలి. వాటికి కావలసిన కాలుష్యం లేని నీరు, నీడ, అడవి పండ్ల చెట్లు విరివిగా ఉండేట్టు చూడాలి. ఇదంతా ఎప్పుడు సాధ్యం అంటే అటవీ శాఖ జంతువులను అడవులకు పరిమితం చేయడం తమ బాధ్యతగా తీసుకున్నపుడే.

కొమెర జాజి గారు పల్నాడు జిల్లా నల్లమల అడవుల్లో వన రక్షణకై గత 25 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవ చేస్తున్నారు. 33 శాతం భూభాగంలో అడవులు ఉండాలని - ఆ స్థాయికి త్వరలో చేరుకోవాలని ఆయన ఎంతో తపనతో విత్తనాల విస్తరణ కొరకు 'కోటి విత్తన బంతుల విస్తరణ' లాంటి అద్భుత కార్యక్రమాలు ప్రజలను, విద్యార్థులను, అటవీ శాఖను, కలెక్టరు గారిని సంప్రదిస్తూ వారిని ఇందులో భాగంగా చేస్తూ ప్రకృతికై ఎంతో సేవ చేస్తున్నారు.

కోతులు గ్రామాల్లో రావడంపై ఆయనతో చర్చించినప్పుడు ఒక పరిష్కారం సూచించారు. గ్రామ - అడవి హద్దు నుండి 500 గజాలు అడవిలోకి వన జంతువులకు కావలసిన పండ్ల చెట్లను గ్రామస్తులు అటవీశాఖతో సంప్రదించి, పెంచాలని సూచించారు. ప్రధానంగా మేడి, ఇరికి, అల్లనేరేడు చెట్లు  నాటాలని అవి విరివిగా సంవత్సరం పొడవునా కాస్తుంటాయని చెప్పాడు. ఇలాంటి శాశ్వత పరిష్కారాలు గ్రామ ప్రజలు పాటిస్తే కోతుల బెడద, పంట నష్టాలు, పిల్లలకు అభద్రత తప్పకుండా తగ్గుతాయని తిరిగి గ్రామ ప్రజలు తమ ఇష్టానుసారం జంతువుల బెడద లేకుండా జీవిస్తారని పల్లెసృజన నమ్ముతోంది. కొన్ని గ్రామాల్లో ఈ పరిష్కారాలను ప్రయోగాత్మకంగా చేపట్టడానికి పల్లెసృజన వాలంటీర్లు కృషి చేస్తున్నారని, ఫలితాలను మీతో పంచుకుంటామని తెలియజేస్తున్నాము.

రైతులకు, సమాజానికి, పిల్లలకు ప్రత్యామ్నాయ పరిష్కారాలు మాతో పంచుకోవాలని కోరుతున్నాము.

వర్షాకాలం రైతులకు ఆనందాన్ని తెస్తుందని, ఇన్నోవేటర్లు మరిన్ని ఇన్నోవేషన్లను మాతో పంచుకుంటారని ఆశిస్తూ....

భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

## పసుపు, వస పంట దిగుబడులను పాలిష్ చేయడానికి సులువైన యంత్రం



తిరుపతి జిల్లా, నాయుడు పేట మండలం, పండ్లూరు గ్రామానికి చెందిన సృజనాత్మక రైతు శ్యాంసుందర్ రెడ్డి ఎక్కువగా ఔషధ మొక్కల పెంపకం చేస్తూ ఉంటాడు. అతను పండించే వాటిలో 'వస' ప్రధానమైన పంట. ఈ వసను కూడా పసుపు లాగే పాలిష్ చేయాల్సి ఉంటుంది. అందుకు గాను తానే ఒక ఆలోచన చేసి, వస పాలిష్ చేసుకునేందుకు ఒక యంత్రాన్ని తయారు చేసుకున్నాడు. ఈ యంత్రం రెండు హార్స్‌పవర్‌ల శక్తిగల సింగిల్ ఫేస్ కరెంటు మోటారుతో నడుస్తుంది. ఈ యంత్రాన్ని తాను గత మూడు సంవత్సరాలుగా తాను పండించిన వసను పాలిష్ చేయటానికి వినియోగించుకుంటున్నాడు. పసుపు రైతులు కూడా ఎవరికి వారు ఈ యంత్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లయితే తాము పండించిన పసుపును నాణ్యమైనదిగా తామే స్వయంగా పాలిష్ చేసుకుని, మార్కెట్‌లో మంచి ధరను పొంద గలరని అంటున్నాడు. ఈ యంత్రం ఖరీదు రూ. 30 వేలు అవుతుందని అంటున్నారు శ్యాంసుందర్ రెడ్డి. కాబట్టి పసుపు పండించే సన్న, చిన్నకారు రైతులు శ్యాంసుందర్ రెడ్డి గారిని సంప్రదించి, పాలిష్ చేసే యంత్రాన్ని కొనుగోలు చేసుకుని మార్కెట్‌లో మంచి విలువకు తమ పసుపును విక్రయించుకుని లాభపడాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'. **ఇన్నోవేటర్ శ్యాంసుందర్ రెడ్డి, ఫోన్ : 94906 68508.**

# మొక్కలు నాటడంలో కష్టాన్ని అంతర్గతం చేసుకున్న రైతు ఇన్నోవేటర్ విశ్వనాథ రాజు



- పల్లె వీరరాఘవ రెడ్డి

**మనదేశంలో వ్యవసాయం చాలామంది చేస్తూ ఉంటారు. కొందరు వంశ పారంపర్యంగా వస్తున్న పద్ధతులను పాటిస్తుంటే మరి కొంతమంది తమ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల పరికరాలను తయారు చేసుకుని, పంటలకు అనువైన పద్ధతులను కొనుగొని, తయారు చేసి వ్యవసాయం చేస్తూ ఉంటారు. 'వ్యయంపై సాయం' చేసే దానినే 'వ్యవసాయం' అని నమ్మి, దానికి అనుగుణంగా నిరంతరం వివిధ పద్ధతులను కనుగొని, వాటి ద్వారా వ్యవసాయం చేసే కోవలోకి వస్తాడు విశ్వనాథ రాజు అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ క్రమంలో మొక్కలు నాటుకోవడానికి తానే స్వయంగా తయారు చేసిన ఈజీ ప్లాంటర్ ఒక చక్కటి ఉదాహరణ. దానితో పాటు 'డీప్ టెలిఫోనిక్ మెథడ్', 'ఆక్వాపోలిక్స్', 'రీ సర్క్యులేటింగ్ ఆక్వా కల్చర్' లాంటి ఎప్పటికప్పుడు నూతన పోకడలు తన వ్యవసాయ క్షేత్రంలో చేసుకుంటూ ముందుకు సాగుతుంటాడు విశ్వనాథ రాజు.**

విశ్వనాథ రాజుది పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సమీపంలో ఉండే 'వేంద్ర' గ్రామం. తరతరాలుగా అక్కడే వ్యవసాయం చేస్తూ ఉండేవాడు తండ్రి బంగారు రాజు, తల్లి కృష్ణవేణి. వీరికి ఇద్దరు సంతానం 'మూర్తిరాజు మరియు విశ్వనాథ రాజు. విశ్వనాథ రాజు 1968 మే 25న జన్మించారు. తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తూనే పదో తరగతి వరకు చదువుకొని అనంతరం ఐటిఐ ఫిట్టర్‌గా ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఉద్యోగం కొరకు 1987లో నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలో ఫిట్టర్ హెల్పర్‌గా జీవితాన్ని ప్రారంభించి, మౌల్డ్ ఫిట్టర్‌గా మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాడు. 1989లో ఆ సంవస్థ లో 'గుడ్ వర్కర్' గా పురస్కారాన్ని పొందడంతో అనేక అవకాశాలు రావడం, ఆ క్రమంలో గుజరాత్, రాజస్థాన్ వంటి ప్రదేశాలలో 1992 నాటికే చాలా మంచి జీతం అనగా సుమారు రూ. 4,200/- అంటే అప్పట్లో అది చాలా పెద్ద జీతం. అయినప్పటికీ సంతృప్తి చెందక తాను ఏదైనా కొత్తగా చేయాలని అనుకుంటూ ఉన్న సమయంలోనే అదే సంవత్సరం వారి తండ్రిగారు స్వర్గస్తులు కావడంతో తిరిగి స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం ప్రారంభించాడు.

మొదట్లో చేసిన వరి వ్యవసాయం వల్ల ఎక్కువ లాభాలు రావని, ఇంకా అధిక లాభాలు వచ్చే పంటల గురించి ఆలోచించి, అప్పట్లో అనేక మంది చేస్తూ ఉన్న రొయ్యల చెరువుల వైపు దృష్టి సారించి సాగు ప్రారంభించాడు. కానీ ఊహించని వ్యాధుల వలన అయితేనేమి, అధిక వర్షాల వల్లనైతేనేమి విపరీతంగా నష్టపోవడం, తండ్రి ద్వారా సంక్రమించిన చిన్నపాటి ఆస్తులను కూడా కోల్పోవడంతో ఏమి చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో ఏదైనా వ్యాపారం చేద్దాము అనుకున్నాడు. అందుకు పెట్టుబడి కావాలి అని అందరూ చెబుతుంటారు. పెట్టుబడి అంటే కేవలం ధనం మాత్రమే కాదు, మన శ్రమ, ఆలోచన కూడా పెట్టుబడే అని నమ్మిన విశ్వనాథ రాజు అప్పట్లో వివాహ సమయాల్లో అతిథులకు ఇచ్చే చేతి రుమాళ్ళు (న్యాప్‌కిన్స్)ను కొత్త తరహాలో అనగా వధూవరుల పేర్లను వాటిపై వీవింగ్ చేస్తే అది చాలాకాలం చెక్కు చెదరకుండా ఉండటమే కాక, వాటిని బంధువులకి, మిత్రులకి ఇచ్చినపుడు మన స్నేహితుని లేదా బంధువు వివాహ కానుకగా వాటిని భద్రంగా ఉంచుకుంటారు అని చెబుతూ ఆ విధంగా చేతి రుమాళ్ళను తయారు చేసి సరఫరా చేయడం ద్వారా తిరిగి మళ్ళీ వృద్ధిలోకి రావడం జరిగింది.





ఇన్నోవేషన్ అంటే కొత్త దారిలో చేసే ప్రయాణం వంటిది అంటాడు విశ్వనాథ రాజు. పదిమంది నడిచే దారిలో వెళ్ళినపుడు క్షేమంగా ఇంటికి చేరుతాము అనే నమ్మకం ఉంటుంది. కానీ పదిమంది నడిచే దారిలో విలువైనవి ఏమీ ఉండే అవకాశం లేదు. ఎందుకంటే మన ముందు నడిచిన వారు వాటిని సొంతం చేసుకుని ఉంటారు. కొత్త దారిలో ప్రయాణం చేసేటప్పుడు రాళ్ళు, ముళ్ళు, క్రూర మృగాలు కొన్ని సందర్భాల్లో సర్వం కోల్పోవాల్సిన పరిస్థితి కూడా తలెత్తుతుంది. కానీ ఏవైనా విలువైన వస్తువులు కావాలంటే అది కొత్తదారిలో మాత్రమే సాధ్యం. నీవు నడిచిన నూతన మార్గంలో ఏమీ దొరకక పోయినా కనీసం ఆ దారికి నీ పేరైనా ఉంటుంది అంటాడు విశ్వనాథ రాజు.

విశ్వనాథ రాజుకు 1997లో 'లక్ష్మీ అన్నపూర్ణ'తో వివాహం జరిగింది. వీరి ఏకైక సంతానం స్నేహాంజలి. ప్రస్తుతం ఈమె రెండు డిగ్రీలు సంపాదించి, తాను స్థాపించిన సంస్థలోనే డైరెక్టర్‌గా కొనసాగు తోందని గర్వంగా చెప్పుకుంటాడు విశ్వనాథ రాజు.

ఆర్థికంగా కొంత బలపడిన తర్వాత తిరిగి వ్యవసాయంపైన ఉన్న మక్కువతో తెలంగాణలో వున్న ఎర్రభూములలో ఎటువంటి పంటలైనా సునాయాసంగా చేసుకునే అవకాశం ఉందని గ్రహించి, 2000 సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్ సమీపంలో గల బాలానగర్ మండలంలోని 'గుండేడు' గ్రామంలో కొంత భూమి కొనుగోలు చేసి, అందులో మొదట ద్రాక్ష పండించడం ప్రారంభించాడు. మొదటి మూడు సంవత్సరాలు బాగానే లాభాలు వచ్చినప్పటికీ, ఒక సంవత్సరం కురిసిన వడగండ్ల వానకు మొత్తం పంటంతా నాశనం అయిపోవడం జరిగింది. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే ఈ ద్రాక్ష పంటకన్నా, నిరంతరం ఆదాయాన్ని తెచ్చిపెట్టే కూరగాయల సాగు మేలని అనుకున్నాడు. ఆ పొలంలో వున్న ద్రాక్ష పందిర్లను తీగ జాతి కూరగాయలు పండించడానికి ఉపయోగించి, అందులోనే రకరకాల ప్రయోగాలు చేసి, స్వంత ఆలోచనలకు పదును పెట్టుకుంటూ, కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ ముందుకు సాగుతూ ఉన్నాడు. ఈ క్రమంలో తన మొదటి ఇన్నోవేషన్ 'ఈజీ ప్లాంటర్' అనే చిన్న పరికరాన్ని తయారు చేయడం జరిగింది. ఈ పరికరం ద్వారా ఏవైనా మొక్కలు అంటే టమాట, మిరప, వంగ లాంటి వాటిని కూర్చుని లేదా వంగుని నాటే అవవసరం లేకుండా నిలబడే నేలలో నాటుకోవడానికి అనువైన ఈ పరికరాన్ని 2007లో తయారు చేయడం జరిగింది. అది తనకు సహాయ పడటంతో పాటు తన తోటి రైతులకు కూడా అందించడం, సుమారు 18 దేశాలకి ఆ పరికరాన్ని అందించడం మరచిపోలేని విజయం అంటాడు విశ్వనాథ రాజు.





పందిరి సాగు వలన కూరగాయల నాణ్యత మరియు సాంద్రత అధికంగా రావడంతో పాటు కాక, బీర వంటి పంటలు ఎకరాకు 25 నుంచి 30 టన్నుల వరకు, అదేవిధంగా అనప, పొట్ల వంటి పంటలు సుమారు 60 నుంచి 70 వేల కాయల వరకు తీయగలగడం కూడా తన విజయానికి మూల కారణం. అంతేకాక కూరగాయలు పండించడం ద్వారా 365 రోజులు ఏదో ఒక పంట చేతికి రావడం, నిత్యం ఆదాయం రావడం, దాంతో పాటు కనీసం 20 మంది పనివాళ్ళకు ఉపాధి కలిగించటం కూడా చాలా సంతోషాన్ని కలిగిస్తుంది అన్నది విశ్వనాథ రాజు అభిప్రాయం. తన సాగుబడి విధానాన్ని తెలుసుకొని తన క్షేత్రాన్ని సందర్శించడానికి ప్రతి నెలా 300 నుండి 500 మంది దాకా వచ్చి చూసి, అందులో కూడా తాను చేస్తున్న మంచి పనిని గ్రహిస్తూనే, అందులో ఏమైనా తప్పులు ఉంటే సలహాలు ఇస్తూ, అతన్ని ఉత్సాహపరిచిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియజేశాడు విశ్వనాథ రాజు.

ఈ క్రమంలో టమాటాకు స్వతహాగా నిలబడే శక్తి లేకపోవడం, కాయలు పెరిగే కొద్దీ నేలపైకి వాలిపోవడం వలన దిగుబడి తక్కువగా వస్తోందని గమనించిన విశ్వనాథ రాజు ఇంగ్లీషు అక్షరాలలో 'A' ఆకారంలో పందిరి నిర్మించడం ద్వారా టమాట మొక్కకు కూడా నడక నేర్పవచ్చు అంటూ తాను చేసిన ప్రయోగం అద్భుతమైన విజయాన్ని అందించింది. దీని ద్వారా టమాటా పంట జీవిత కాలం సుమారు 8 నుండి 10 నెలల వరకు పెంచడం ద్వారా టమాటా దిగుబడి రెండింతలు పెరిగింది. ఒక్క టమాటా మాత్రమే కాక వంగ, కాప్సీకం వంటి పంటలను కూడా వీటిపై పండిస్తూ, అధిక దిగుబడులను సాధిస్తున్న క్రమంలో ఆఫ్రికా వంటి దేశాల నుంచి తనకు ఆహ్వానాలు రావడంతో ఆక్కడికి వెళ్ళి ఈ సాంకేతిక పద్ధతిని వారికి తెలియజేయటం దీని ద్వారా తాను ఆర్థికంగా బలపడటం తన జీవితంలో మరచిపోలేని ఘట్టాలు అంటాడు విశ్వనాథ రాజు.

విదేశీయానం ఎప్పుడైతే ప్రారంభించాడో అప్పుడే మరికొన్ని కొత్త వ్యవసాయ విధానాలను ఆయా దేశాలలో నేర్చుకుని, తన క్షేత్రంలో వాటిని అభివృద్ధి చేయటం ప్రారంభించాడు. అందులో మొదట 'ఆక్వా ఫోనిక్స్' అంటే చేపలు, చేపల వ్యర్థాలతో కూరగాయలు పండించటం. కానీ ఆర్థికంగా అది లాభసాటి కాదు అని తెలియడానికి కొంత సమయం పట్టింది, కొంత వ్యయం కూడా జరిగింది. అనుభవం అయితే వచ్చిందని అంటాడు విశ్వనాథ రాజు. ఆ తరువాత మరో కొత్త విధానం అనగా 'రీ సర్క్యులేటింగ్ ఆక్వా కల్చర్' పద్ధతి. ఇది నీటి కొరత ఉన్నచోట మరియు రసాయనాల వాడకం అవసరం లేకుండా సాగు చేసుకునే చేపల పెంపకం విధానం కావడంతో ఈ విధానాన్ని దాదాపు 2014 లో ప్రారంభించి విజయవంతంగా సాగు చేశాడు. అయినప్పటికీ ఈ





చేపలను సాధారణ చెరువు చేపలతో సమానంగా అమ్మితే నష్టాలు మాత్రమే వస్తాయి అని గ్రహించి, వీటిని రసాయన రహిత చేపలు, పైగా ఎప్పుడు కావాలంటే అప్పుడు బ్రతికి ఉన్న చేపలు అందుబాటులో ఉంటాయి అని చెప్పుకుంటూ, సాధారణ చేపలు కిలో రూ. 120 నుండి 150 దాకా విక్రయిస్తుంటే, తన చేపలను రూ. 250 వరకు అమ్మటం ప్రారంభించాడు. ఈ విధంగా తన చేపల పంటను లాభసాటిగా చేసుకున్నాడు విశ్వనాథ రాజు. అనంతరం అధిక విలువ కలిగిన చేపలు అంటే పండు గప్ప, మార్పులు, జల్లలు మరియు ఇంగిలాయి మొదలైన చేపలను సాగు చేయడం ద్వారా కూడా ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చు అని గ్రహించి, వాటివైపు ప్రయాణం చేసి, సంతోషకరంగా తన వ్యవసాయాన్ని సాగిస్తున్నాను అంటాడు విశ్వనాథ రాజు. కానీ రీ సర్క్యులేటింగ్ ఆక్వా పద్ధతి షెడ్డు లోపల చేసుకునే విధానం కావడం వల్ల అధిక పెట్టుబడి అవుతుంది. అతి చిన్నగా అంటే 3 వేల చదరపు అడుగుల షెడ్డు నిర్మించడానికి సుమారు 8 నుండి 10 లక్షల వరకు ఖర్చవుతుంది. దానితోపాటు ఈ విధానానికి కావలసిన ఫిల్టర్లు, పైప్‌లైన్లు, ట్యాంకులు, జనరేటరు, కరెంట్ కనెక్షన్ అన్నీ కలిపి సుమారు 50 నుంచి 60 లక్షల వరకు ఖర్చు వస్తుంది. ఇంత ఖర్చు పెట్టగలిగిన వాళ్ళు మాత్రమే చేయగలిగే వ్యవసాయం అని చెప్పుకోవచ్చు. ఇంత ఖర్చు చేయగలిగినప్పుడు సుమారు నెలకు 2,000 కిలోల చేపలను అమ్ముకునే అవకాశం కలుగుతుంది. అంతే కాక అతి శీతల ప్రదేశాల్లో పెరిగే రెయిన్‌బో, ట్రౌట్ అనే చేపలను హైదరాబాద్‌లో కూడా పండించవచ్చు అని ఆలోచించి, నూతనంగా ఆ చేపల సాగుపై కూడా సంతృప్తికరమైన ప్రయోగాలు జరుగుతున్నాయి, త్వరలో వాటి వివరాలను 'పల్లెసృజన'కు తెలియజేస్తాను అన్నాడు విశ్వనాథ రాజు.

ఈ ప్రయాణంలో ఇతని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించే సందర్శకులు మన తెలుగు రాష్ట్రాల నుండే కాక, దేశంలోని దాదాపు ప్రతి రాష్ట్ర రైతులు, అధికారులు, మంత్రులు సందర్శించడమే కాక, వివిధ దేశాలు అంటే అగ్ర రాజ్యాలుగా చెప్పుకునే అమెరికా, అతి పెద్ద దేశాలైన చైనా, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్, ఆఫ్రికా వంటి దాదాపు 112 దేశాల ప్రతినిధులు కూడా తన క్షేత్రాన్ని సందర్శించడం తన జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాలు అంటూ చెప్పుకొచ్చాడు విశ్వనాథ రాజు.

విశ్వనాథ అవలంబిస్తున్న విధానాలను మన తెలుగు రైతాంగం కూడా గ్రహించి, అధిక లాభాలను ఆర్జిస్తూ, 'రైతే రాజు' అన్నది నానుడి కాదు వాస్తవం చేయాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'.

**సృజనాత్మక రైతు విశ్వనాథ రాజు, ఫోన్ : 94404 57221.**

# గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి కోతులు రాకుండా మనం చెయ్యాల్సిన పని

- కొమెర జాజి

కోతులు ఒకప్పుడు కేవలం అడవికే పరిమితమై ఆనందంతో విహరిస్తూ, కేరింతలు వేసుకుంటూ, తమకు కావలసిన ఆహారాన్ని భుజిస్తూ ఆనందంగా ఉండేవి. కానీ నేడు ఆ కోతుల మంద గ్రామాల్లోకి వలస వచ్చి, ఇంటి ముందు ఏ పదార్థాన్నయినా బయట ఆరబెట్టాలంటే భయపడే పరిస్థితికి వచ్చాయి. అలాగే పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. వాటిని భయపెట్టి తరమాలంటే కూడా అవి ఎక్కడ తిరగబడతాయేమో అన్న భయంతో మనుష్యులు వణికి పోతున్నారు. వాటివల్ల జరిగే నష్టాన్ని భరించలేక, వాటిని తరిమి కొట్టలేక ఎంతో మధన పడిపోతున్నారు. ఇటీవల పల్లెసృజనకు కూడా ఎంతో మంది రైతులు కోతుల నుండి తమ పంటలను కాపాడుకునేందుకు ఏదైనా మార్గం ఉంటే చెప్పండి అని సంప్రదిస్తున్నారు. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలి? ఈ పరిస్థితి రావటానికి కారణం ఏమిటి? అన్న వివరాలను పర్వారణ వేత్త 'కొమెర జాజి' ఇక్కడ వివరిస్తున్నారు.

ఒకప్పుడు కోతులు అడవిని దాటి ఊర్లోకి వచ్చేవి కాదు, అలాగే మనిషి ఊరు విడిచి అడవికి వెళ్ళేవాడు కాదు. ఇందులో ఏది జరిగినా ప్రకృతి విరుద్ధమే. కానీ నేడు ఈ పరిస్థితి రావటానికి కారణం మనుషులే. మనిషి అడవిలోకి వెళ్ళి చెట్లు కొట్టడం, పార్టీల పేరుతో ఆహార వ్యర్థాలను అడవిలో వేయటం, అడవులకు వస్తూ పోతూ బాటలు ఏర్పరచి జంతువులు అడవి దాటి గ్రామాల్లోకి వచ్చే దారి చూపించింది మానవులే. ఇలా నడుస్తున్న బాటల్లో చెట్లు మొలవక పోవటం, ఉన్న చెట్లు అంతరించి పోవటం జరిగింది. ప్రస్తుతం అటవీ శాఖ వారు అడవుల చుట్టూ పెద్ద పెద్ద కందకాలు త్రవ్వి కొన్ని జంతువులు అడవిని వదిలి బయటకు రాకుండా చేసి కొంత వరకు సఫలీకృతమయ్యారు. అంత పెద్ద కందకాన్ని దాటి చాలా వరకు జంతువులు బయటకు రాకుండా





అడవిలోనే ఉంటున్నాయి. కానీ, కోతులు ఎంత ఎత్తయినా దూక గలవు కాబట్టి వాటిని ఆపడంఅటవీ సిబ్బందికి కూడా సాధ్యం కావటం లేదు. వాటికి కావలసిన ఆహార పదార్థాలు అక్కడ లభ్యం కావటం లేదు.

కాబట్టి భవిష్యత్తు తరాలకైనా ఇలాంటి బాధలు లేకుండా చెయ్యాలంటే ఒక్కటే మార్గం. అడవుల్లో కోతులకు అవసరమైన ఆహారం అందించే చెట్లను ఇప్పుడు నాటినట్లయితే కనీసం 3-4 సంవత్సరాల తర్వాతనైనా కోతులు తిరిగి అడవి మార్గం పట్టి, అక్కడే ఆనందంగా విహరించ గలవు. వాటి అవసరమైన ఆహారాన్ని అందించే వృక్షాలు 1. మేడి, 2. బంక ఇరికి, 3. నేరేడు, 4. మర్రి, 5. రావి, 6. జువ్వి, 7.గంగరేగు, 8. కానుగ, 9. నిద్రగన్నేరు, 10 మామిడి, 11. చింత..... ఇంకా ఏవైనా సరే పండ్లు కాసే చెట్లను విరివిగా నాటినట్లయితే అవి కొండల్లోనే ఆ చెట్ల ఫలాలను తింటూ, వాటిపైనే ఎగురుకుంటూ అడవినే ఆస్వాదిస్తా యి తప్ప గ్రామాల వైపుకు వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. కలుషితం త్రాగే నీరు కూడా లభ్యం అయ్యేటట్లు చెయ్యాలి. రైతులు కూడా తమ పంటలను కోతుల ముప్పు నుండి నివారించుకోవచ్చు. కాబట్టి మనం సృష్టించుకున్న ప్రకృతి వైపరీత్యాన్ని మనమే సరిదిద్ది కనీనం మన భవిష్యత్ తరాన్నయినా కోతుల బెడద నుండి కాపాడుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. కాబట్టి సమాజంలోని ప్రతి ఒక్కరూ తాము పైన చెప్పిన విత్తనాలను ఎవరికి తోచినన్ని వారు సేకరించి, అడవుల్లో చల్లినట్లయితే ఈ వర్షాలకే అవి మొలకెత్తి, సమీప భవిష్యత్తులోనే అవి వృక్షాలుగా మారి కోతుల ఆహార సమస్యను తీర్చగలవు అని అభిప్రాయ పడుతున్నాడు కొమెర జాజి. కాబట్టి కనీసం ఇప్పటి నుంచైనా ఈ రెండు మాసాల్లో ఎవరికి తోచిన విత్తనాలను వారు సేకరించి, వీలైనన్ని విత్తనాలను అడవుల్లో చల్లుతారని ఆశిస్తోంది 'పల్లెసృజన'.

## చెట్టు, పుట్ట, పిట్ట ప్రతీది మానవ మనుగడకు అవసరమే !



చైనాలో ఒక పిచ్చుక ఒక సంవత్సరంలో 6.5 కిలోల ధాన్యం తింటుందని, ఈ ధాన్యాన్ని కాపాడితే సుమారు 60 వేల మందికి ఆహారం దొరుకుతుందని ఆలోచించి సుమారు 30 లక్షల పిచ్చుకలను చంపేశారట. చెట్లపై వాలకుండా డబ్బాలతో కొట్టి పారద్రోలారు. వాటి గుడ్లను పగలగొట్టారు. పిచ్చుకలను చంపేసి, వాటి సంఖ్యను తగ్గించడం వలన పంటలకు పురుగు పట్టి పంటల దిగుబడి తగ్గింది. తినడానికి తిండి దొరక్క ఆ తర్వాత 1958-61 సంవత్సరాలలో తీవ్రమైన కరువు ఏర్పడింది. సుమారుగా 4.5 కోట్ల మంది ఆకలితో చనిపోయారు. ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి సోవియట్ యూనియన్ నుండి కొన్ని వేల పిచ్చుకలను దిగుమతి చేసుకున్నారట. కాబట్టి అభివృద్ధి ఒక్కటే కాదు, చెట్టు, పుట్ట, పిట్ట ప్రతీది మానవ మనుగడకు అవసరమే.

- మీ కొమెర జాజి (పర్యావరణవేత్త)

## గ్రామీణ యువత కోసం 'కడివెండి మహిపాల్ చారి' మరో ఇన్నోవేషన్

# ఎలక్ట్రిక్ బైక్ ట్రాలీ




పూర్వం నుండి రైతు పనిలో ఏమాత్రం తేడా లేకుండా అవే పనులు చేస్తూ ఉన్నారు. కాని, పని చేసే విధానంలో మాత్రం నూతన పోకడలకు అనువుగా విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి అన్న వాస్తవాన్ని అందరూ అంగీకరించాల్సిన విషయం. ఉదాహరణకు పొలంలో కలుపు తీయాలంటే కూలీలను ఏర్పాటు చేసుకుని పొలానికి వెళ్ళి కలుపు తీయిస్తూ ఉండేవారు పూర్వం. కానీ ఇప్పుడు కూలీలు కలుపు తీయటానికి వస్తారు కానీ, పొలం వరకు నడిచి వెళ్ళలేము అనటం లేదా అంత దూరం నడిచి రావాలంటే మేము రాము అనటంతో రైతు వారిని పొలం వరకు చేరవేయటం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఒక ఆటోను కిరాయికి మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది. అంతే కాదు, నాడు ఎద్దుల బండిపైన పొలానికి అవసరమైన ఎరువులు, పనిముట్లు వగైరా రవాణా చేసుకునే వారు. కానీ, నేడు ఎడ్లను కొనటం, పోషించటం కూడా భారం కావడంతో నేడు ప్రతి గ్రామంలో దాదాపు 80 శాతం మంది రైతులు ట్రాక్టర్లు, ఆటోల మీద ఆధార పడవలసి వస్తోంది. అలాగే పంట పొలం నుండి పంట దిగుబడులను ఇంటికి కళ్లానికి చేర్చాలన్నా ఇదే పరిస్థితి.

అలాగే గ్రామాల్లో మరో కోణం గురించి ఆలోచించాల్సిన విషయం 'గ్రామీణ యువత'. ప్రస్తుత కాలమాన పరిస్థితుల దృష్ట్యా, ప్రతి యువకుడికీ ఏదో ఒక బైకు తప్పనిసరై పోయింది. అది కుటుంబానికి కూడా అవసరమే అన్న ఉద్దేశ్యంతో కొందరు తల్లి దండ్రులు కూడా తమ పిల్లలకు బైకులు కొనిపెడ్తున్నారు. మరి కొంత మంది మోటార్ సైకిళ్ళు కొనే స్థోమత లేక, వారు చదువుకున్న కొద్దిపాటి చదువులకు తగిన ఉద్యోగాలు లభించక, గ్రామాల్లో తాము కూలి పని చెయ్యలేక, ఏం పని చెయ్యాలో తోచక, పట్నం వెళితే అక్కడ పని చేయటానికి అవసరమైన నైపుణ్యాలు లేక ఎంతో మంది యువకులు నిర్వీర్యంగా మారిపోతున్నారు.

సరిగ్గా ఇటువంటి వారి కోసవే అన్నట్లు 'పల్లెసృజన' పాఠకులకు చిరపరిచితుడైన తెలంగాణ లోని హనమకొండ జిల్లా పరకాలకు చెందిన ఇన్నోవేటర్ మహిపాల్ చారి ఒక ఎలక్ట్రిక్ ట్రాలీని తయారు చేసి యువతకు మార్గదర్శకంగా నిలిచాడు. గ్రామాల్లో ముఖ్యంగా రైతులు పడుతున్న పైన ఉదహరించిన సమస్యలకు పరిష్కారం చూపటంతో పాటు, నిరుద్యోగ యువతకు కూడా తమ గ్రామం లోనే ఆడుతూ, పాడుతూ ఉపాధి లభించే విధంగా, గ్రామీణ రవాణా సౌకర్యాన్ని సులభతరం చేస్తూ, అతి తక్కువ నిర్వహణా ఖర్చుతో, గ్రామీణ సమస్యలను తీర్చే విధంగా తయారు చేసిందే 'ఎలక్ట్రిక్ ట్రాలీ'.

ఈ ట్రాలీ సహాయంతో ఊరినుండి పొలానికి, పొలం నుండి ఊర్లోకి కూలీలు, ఎరువులు, పంట దిగుబడుల రవాణాకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగ పడుతుంది. అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ రవాణా వ్యవస్థకు సరైన పరిష్కారం లభించింది. అంతే కాకుండా యువతీ యువకులు అతి సునాయాసంగా నడపగలిగిన వాహనం ఇది. ఈ ట్రాలీలో 12 వోల్టుల సామర్థ్యం కలిగిన 4 బ్యాటరీలను ఏర్పాటు చేశాడు మహిపాల్ చారి. ఒక్కో బ్యాటరీ 100 యాంప్స్ ఉత్పత్తి చేయటం

ద్వారా ఈ ట్రాలీ నడుస్తుంది. కేవలం 4 గంటల పాటు ఛార్జింగ్ చేస్తే చాలు, 80 నుండి 100 కిమీ. దూరం ప్రయాణం చేస్తుంది. అంతే కాకుండా 30 కి.మీ. వేగంతో ఈ ట్రాలీ ప్రయాణిస్తుంది. ఇందులో 500 కిలోల బరువును రవాణా చేసుకోవచ్చు. అంటే 10 మంది వరకు కూలీలను రవాణా చెయ్యవచ్చు, 10 సంచుల ఎరువులను, పంట దిగుబడులను రవాణా చేసుకోవచ్చు.

దీన్ని నడపడానికి కూడా పెద్దగా శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. కేవలం సైకిల్ నడిపేంత సామర్థ్యం ఉంటే చాలు. మహిళలు కూడా దీన్ని సులభంగా నడిపించుకోవచ్చు. రోడ్లమీద అయితే 35 కి.మీ. వేగం వరకు వెళ్ళవచ్చు. ఛార్జింగ్ పని చేసే సమయం ఆ ట్రాలీలో నింపిన బరువును బట్టి కొద్దిగా ఎక్కువ, తక్కువ సమయం పని చేసే అవకాశం ఉంటుంది. గ్రామాల్లోని రవాణాకు, సమీప పట్టణాలకు వెళ్ళటానికి 80 నుండి 100 కి.మీ. దూరం కన్నా ఎక్కువ ఉండదు కాబట్టి ఈ వాహనం ద్వారా యువత సులభంగా ఉపాధి పొందవచ్చు. దీన్ని నడపటానికి ఎటువంటి గేర్లు ఉండవు. కేవలం ఆక్సలరేటర్ ద్వారా నడుస్తుంది. అవసరం అనుకున్నపుడు వెనక్కి వెళ్ళటానికి కేవలం ఒక స్విచ్‌ను ఆన్ చేస్తే చాలు వెనక్కు కూడా వెళుతుంది. కాబట్టి దీన్ని డ్రైవింగ్ చెయ్యటానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. అవసరమైన బ్రేకులు కూడా ఏర్పాటు చెయ్యబడ్డాయి. ముందు ఒక చక్రం ఉంటుంది. దానికి మోటార్ సైకిల్ లాగా హ్యాండిల్ ఏర్పాటు చేసి ఉంటుంది. వెనక ట్రాలీకి రెండు టైర్లు అమర్చబడ్డాయి. ముందు టైరుకు, వెనక టైర్లకు కూడా బ్రేకులు ఏర్పాటు చేయబడ్డాయి.

మహిపాల్ చారి ఈ ట్రాలీ తయారు చేసి గత రెండు నెలలుగా యువత ఉపాధికి ఎలా పని చేస్తుందో ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నాడు. ఈ వాహనాన్ని మహిపాల్ కిరాయికి పంపాలనుకుని ఒక డ్రైవరు జీతానికి పెట్టుకునే అవసరం లేకుండా, తన గ్రామంలోని ఒక యువకుడిని ఇందుకు నిర్వహించాడు. అతనికి మహిపాల్ చారి జీతం ఇవ్వడు ఆ యువకుడే తమ గ్రామంలోని ఎన్నో రకాల బరువులను సమీప పట్టణానికి, మార్కెట్‌కు తీసుకు వెళ్ళటం, రైతులకు పొలం వద్దకు కూలీలను, ఎరువులను చేరవేయటం, కూరగాయలను మార్కెట్‌కు తరలించడం లాంటి రవాణా చేసే కిరాయి వెతుక్కుని, ఈ వాహనాన్ని తీసుకు వెళ్ళి వినియోగ దారులకు అవసరమైన పనులు చేస్తూ కిరాయి తీసుకుంటాడు. వచ్చిన కిరాయిని ఆ యువకుడు, మహిపాల్ చారి చెరి సగం తీసుకుంటున్నారు. ఈ వాహనం తయారు చేయటం వల్ల ఆ యువకుడు ఎటువంటి పెట్టుబడి లేకుండా ఉపాది సంపాదించుకుని








తన జీవనాన్ని సునాయాసంగా కొనసాగిస్తున్నాడు. ఈ వాహనానికి ఖర్చయ్యేది కేవలం బ్యాటరీల ఛార్జింగ్ కొరకు కొంత కరెంటుకు మాత్రమే. ఇతర నిర్వహణా ఖర్చులు కూడా పెద్దగా ఉండవు. కాబట్టి అతి తక్కువ ఖర్చులో యువకులు రోజుకు 1,000 - 1,200 రూపాయల దాకా ఆర్జించవచ్చు. మహిపాల్ చారికి తన ప్రయోగం విజయవంతం కావటంతో పాటు, తన ఆదాయమే కాకుండా గ్రామాల్లోని యువతకు ఆదాయ అవకాశాలు సృష్టించానన్న ఆనందం కలిగింది.

ఈ వాహనం కావాలనుకున్న వారికి ఒక లక్ష రూపాయల ఖరీదుకు అందజేస్తాడు మహిపాల్ చారి. వాహనానికి బయానా చెల్లించిన ఒక వారం రోజుల్లో ఈ ట్రాలీని అందజేస్తాడు. ఈ ట్రాలీని ప్రతి గ్రామంలోని యువతీ యువకులు వినియోగించుకొని మీ గ్రామం లోనే, మీ తల్లిదండ్రులకు తోడుగా ఉంటూ జీవనానికి అవసరమైన ఉపాధిని పొందాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'. ●

**ఇన్నోవేటర్ మహిపాల్ చారి, ఫోన్ : 9866922168**

## ఇన్నోవేషన్ల కొరకు సంప్రదించండి

'పల్లెసృజన' ద్వారా వెలుగులోకి వచ్చిన 'రైతుల కొరకు రైతులు తయారు చేసిన ఇన్నోవేషన్లు' మీ ప్రాంతంలో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటిపట్ల రైతులకు అవగాహన కల్పించి, పెట్టుబడి ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాల రైతు సమాఖ్యలను కోరుతోంది 'పల్లెసృజన'. 'లోకల్ టెక్నాలజీ'తో తయారైన వీటి వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుంది. అంతే కాకుండా వీటి నిర్వహణా ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇన్నోవేషన్లు కావాలనుకున్న వారు సంప్రదించండి :

**సుభాష్ చందర్, ఫోన్ : 96528 01700**

**వీర రాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904 / 79890 38186**

# వంగ సాగులో ఎదురైన సవాళ్లు

## రైతు మహేష్ అనుభవాలు



తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయాన్నే జీవనాధారంగా చేసుకున్న రైతుల్లో ఎక్కువ శాతం సన్న, చిన్నకారు రైతులే. వీరు తమకున్న కొద్దిపాటి భూమిలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారు. నూతన వ్యవసాయ పద్ధతులు, పంట మార్పిడి వంటి విషయాలపై అవగాహన లేకపోవటం, చీడపీడల బెడద, కూలీల కొరత మరియు అధిక పెట్టుబడి ఖర్చు లాంటి సమస్యల వలన సాగు గిట్టుబాటు కాక నష్టాల పాలవుతున్నారు. వచ్చిన అరకొర పంటకు ఆశించిన ధర రావటం లేదు. కారణం రోజురోజుకి విజృంభిస్తున్న దళారీ వ్యవస్థ రైతుల పాలిట శాపంగా మారింది. గిట్టుబాటు ధరకు కోత విధిస్తూ రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి పరిస్థితిని ఎదుర్కొని సాగులో ఉన్నతంగా రాణిస్తున్న రైతు మహేష్ విజయ గాధను చూద్దాం.



ఇతని పేరు మహేష్. ఊరు తిరుపతి జిల్లా, యెర్రావారి పాళెం మండలం, తలకోన. ప్రధాన వాణిజ్య పంటలు సాగు చేస్తే పెట్టుబడి తిరిగి రావటానికి కనీసం 120 నుంచి 150 రోజులు పడుతుంది కాబట్టి తక్కువ సమయంలో చేతికొచ్చే కూరగాయ పంటలు సాగు చేయడం ద్వారా సంవత్సరం పొడవునా నికర ఆదాయం పొందవచ్చని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా వంగ తోట సాగుకు పూనుకున్నాడు. మరో పంట గురించి ఏనాడు ఆలోచించలేదు. తగిన జాగ్రత్త తీసుకుంటూ ఇతర పంటలకు ధీటుగా రెండెకరాల్లో వంగ సాగు చేపట్టాడు.

**మొదట్లో ఇబ్బందులు:**



మొదటిసారి వంగ సాగు చేపట్టినపుడు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. నాణ్యమైన నారు దొరకలేదు. సాగు విధానం కూడా ఇతర పంటలకంటే కొంత భిన్నంగా అనిపించింది. గతంలో అధిక ఎరువులు వేయడంవల్ల భూమి సారం కోల్పోయింది. ఏదైనా సాధ్యమైనంత మేర రసాయనాలు తగ్గిస్తూ సాగు ఆరంభించాడు.



**పొలం తయారీ, సాగు ఖర్చులు:**

ఇంతకు ముందు తన పొలంలో మామిడి చెట్లు ఉండేవి. వాటిని తీసేసి మొదళ్లు తొలగించి, దాదాపు నాలుగు సార్లు పొలాన్ని దున్ని మెత్తని దుక్కి చేసాడు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువును దుక్కిలో వేసి కలియదున్నాడు. ఈ దున్నకాలకు గాను ఏడున్నర వేలు ఖర్చయింది. తర్వాత బోదెలు చేసుకుని మల్చింగ్ కవర్ వేసాడు. మల్చింగ్ కవర్, కూలీలకి ఒక 11 వేలు పెట్టాడు. అయితే ఆ సమయంలో వంగ నారుకు డిమాండ్ ఉండటంతో నారు మొక్కలు ఎక్కడా లభించలేదు. ఓ నర్సరీలో ముదిరిన వంగ మొక్కలు, అవి కూడా తీసేస్తున్న మొక్కలను రూ. 2 వేలు ఇచ్చి కొన్నాడు. ఉజాల గోల్డ్ రకానికి చెందిన ఈ మొక్కలు నాటుకున్న తర్వాత కొన్ని ఎరువులు, పురుగు మందులకు గాను మరో రూ. 12 వేలు వెచ్చించాడు.





తను సాగు చేసిన రెండు ఎకరాలకి కలిపి పెట్టుబడికి ఖర్చులు రూ. 53 వేలు. అయితే రసాయన ఎరువులు తగ్గించడం వల్ల పెద్ద మొత్తంలో ఖర్చులు కూడా తగ్గాయి. మా బావమరిది కూడా నా



లాగే వంగ సాగు చేసాడు. కానీ అతనికి ఖర్చు తడిసి మోపెడయ్యింది. రెండెకరాలకు గాను ఒక లక్ష 80 వేలు అయ్యింది. అంటే ఎకరాకి 90 వేలు అన్నమాట. దీనికి తోడు పంట దిగుబడి కూడా అంతంత మాత్రంగానే ఉంది.

**మొక్కల మధ్య 5 అడుగుల దూరం పెట్టడానికి కారణం:**

గత నాలుగేళ్లుగా రసాయనాలు తగ్గించి సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూమి బలపడింది. దీనివల్ల మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి, శాఖలు విస్తరిస్తాయని ముందుగానే ఊహించి.... మొక్కల మధ్య దూరం పెంచాడు. మొక్కలు, వరుసల మధ్య దూరం పాటించడం వల్ల గాలి, వెలుతురులు ఎక్కువగా తగిలి మొక్క ఎదుగుదలకు దోహద పడతాయి. ఈ విధంగా చేయటం వల్ల నీటి యాజమాన్యం, అంతర కృషి సమయాల్లోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. మొక్కకు సరైన సూర్యరశ్మి అందినప్పుడు మాత్రమే నాణ్యమైన దిగుబడులు రావడానికి ఆస్కారం ఉందని మహేష్ అభిప్రాయం.

**మొదటి కోత సమయంలో ధరలు:**



మొక్కలు నాటాక రెండు నెలల్లో వంగ పంట కోతకొచ్చింది. మొదటి కోత 3 బస్తాలు కాగా కిలో రూ. 13. రెండవ కోతలో 7 బస్తాలు కాగా రూ. 30లు. మూడవ కోత 30 బస్తాలను రూ. 30–35లుగా అమ్మాను.

**కోతకి వచ్చిన పంట వదిలేయడానికి కారణం:**



చెట్టు నిండా పంట ఉంది కానీ... కూలీల కొరత వల్ల కొన్ని సార్లు కోత సాధ్యపడలేదు చెట్టుకే వదిలే సాము. ఇలా చేయడం వల్ల చెట్టు కాపు ఆగిపోయే పరిస్థితి కూడా వచ్చిం ది. మొక్కలు బాగా ఎదిగి కాపునిస్తున్న అదేసమయంలో ధరలు కుదేలయ్యాయి

**చేతినిండా పంట ఉన్నప్పుడు ధర పడిపోయింది:**

ఈ ఏడాది భోగి పండుగ రోజు కిలో వంకాయ ధర రూ. 80 పలికింది. అదే ఆశతో మరునాడు 45 బస్తాల పంటను కోసి మార్కెట్‌కి తెసుకువెళ్లాను. కనీసం కాయ వంక చూసిన నాథుడు లేడు. ఆకలి, దప్పికలు మానుకుని గంటల తరబడి ఎదురు చూసాను. ఒక్కరు కూడా టీ, నీళ్లుఇచ్చిన పాపాన పోలేదు. నిరాశతో వెనుదిరిగాను.

**దళారీ వ్యవస్థతో అధిక నష్టం:**

టన్నుల కొద్ది దిగుబడి వచ్చినా రాబడి లేదు. కారణం దళారీ వ్యవస్థ. పండిం చిన రైతుకు గిట్టుబటు లేని దుస్థితి. ధర పడిపోయిన సమయంలో 40 టన్నులు అమ్మగా రూ. 4 లక్షలు వచ్చాయి. కానీ రూ. 3 లక్షలు ఖర్చులకే సరిపోయాయి. అంటే టన్ను రూ. 10 వేలు అమ్మితే కేవలం రూ. 2 వేలు మాత్రమే మిగిలింది.



**ఈ కషాయం వల్ల కొంత ఉపశమనం:**

మా వంగ తోటలో గ్రామ బజార్ వారి గ్రోత్‌ఫిట్ కషాయం వాడాక కాయ నాణ్యతతో పాటు దిగుబడి పెరిగింది. ఈ నాలుగేళ్ళలో ఎప్పుడూ నేను ఇంత కాపు చూడలేదు. మరో విషయం ఏమిటంటే చెట్టు సత్తువ కోల్పోయిన సమయంలో ఈ గ్రోత్ ఫిట్ కషాయం చెట్టు తిరిగి నిలబడేలా చేసింది. ప్రతి కోతకి దాదాపు 50 బస్తాల వరకు దిగుబడి రావటం ఆశ్చర్యం.



**ఇప్పుడు ధర ఆశాజనకంగా ఉంది:**

ఈ మధ్య కాలంలో ధర లేకపోవడం వల్ల చాలామంది తోటలు వదిలేసారు. మా తోట మాత్రం పూత, కాపుతో కళకళ లాడు తుంది. మరికొన్ని నెలలు పుష్కలంగా పంట తీసుకోవచ్చు. ఈ మూడు నెలలు ధరలు ఇలాగే కొనసాగితే మంచి ఆదాయం వస్తుందని ఆశిస్తున్నాడు మహేష్.

**మార్కెట్‌కి అనుగుణంగా వంగ సాగు:**

మార్కెట్ డిమాండ్‌ని దృష్టిలో ఉంచుకుని పంట సాగు చేపడితే సంవత్సరం పొడవునా ఆదాయం పొందవచ్చు. పంట సంవత్సరం పొడవునా సాగులో ఉండాలంటే... సాగు చేపట్టే ముందు కొన్ని జాగ్రత్తలు తసుకోవాలి. విత్తన రకం, పంట కాలం, ఎలాంటి వాతావరణ పరిస్థితులు అవసరం ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని రైతులు సాగు చేపట్టాలి. ఎంత దిగుబడి వస్తుంది అని కాకుండా, ఖర్చులు ఎంత తగ్గుతున్నాయి. పంట కాలం పెరిగిందా లేదా అనే అంశాలు పరిగణలోకి తీసుకుని మార్కెట్ అవకాశాలను మెరుగు పరచుకోవాలి.

**గ్రామ బజార్ కషాయాలు ఎలా ఉపయోగ పడతాయి?:**

వ్యవసాయం, ఉద్యానవన పంటల్లో వచ్చే వివిధ సమస్యలు ముఖ్యంగా నిమటోడ్స్ (వేరుకుళ్ళు), మొక్క ఎదుగుదల క్షీణించడం, దిగుబడి తగ్గిపోవటం వంట సమస్యలకు మన కషాయాలు అద్భుతంగా పని చేస్తున్నాయి. అలాగే భూసారాన్ని పెంపొందిస్తూ.... పంటలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఒక్క వంగ పంటలోనే కాకుండా అన్ని రకాల పండ్ల తోటల్లోనూ వేరుకుళ్ళుని నివారించి మొక్కలకి ప్రాణం పోస్తున్నాయి.

**సదా రైతు సేవలో:**

రైతులు పంట సమస్యల వివరాలు (ఫొటోలతో సహా) మాకు పంపితే మొక్కలు దెబ్బతిన్న శాతాన్ని బట్టి మోతాదు నిర్ణయిస్తాము. మధ్యవర్తులెవరూ లేకుండా ఆర్టీసీ కార్గో ద్వారా నేరుగా రైతు వద్దకే మా ఉత్పత్తులను చేరుస్తాము.

**సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు :** 833 1800 100, 94912 78836. అలాగ1 మీ సందేశాలను నివృత్తి చేసుకోవడానికి 70138 33588 కి హాయ (Hi) అని మెసేజ్ చేయండి.

**వివరాలకు సంప్రదించండి:**

**శ్రీ జాగర్లమూడి దుర్గాప్రసాద్ : 94912 78836**

**శ్రీ వినోద్ కుమార్ : 86606 19009, శ్రీ మురళి : 98668 51525**

**వంగ రైతు మహేష్ పూర్తి వీడియో కోసం 'మన గ్రామ బజార్ యూట్యూబ్ ఛానల్' చూడండి.**

mailto:info@gramabazaar.com;
http://www.gramabazaar.com

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

National Innovation Foundation-India

# జాతీయ 14 వ ద్వైవార్షిక పోటీలు

**పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు**



## ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 14వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయమూ లేకుండా రూపొందించిన పునాది స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృతుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మురికి వాడల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపకరణాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సలహాలు తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

ఉత్తమమైన వాటిగా గుర్తించ బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ రెండవ బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను వివిధ వర్గాలలో ఇవ్వబడును. జీవిత కాలపు సాఫల్యత పురస్కారం క్రింద రూ. 7,50,000లు గొప్ప ఇన్నోవేటర్‌కు లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా ఏర్పరచుకొన్న వారికి ఇవ్వబడును.** అంతే కాదు **ప్రోత్సాహక బహుమతి క్రింది రూ. 10,000లను వివిధ వర్గాలలో ఎన్నుకోబడిన ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.**

ఇవే కాక పునాది స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెతికి వెలికి తీయటానికి దోహదపడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పునాది స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా జర్నలిస్టులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2025** లోగా మాకు చేరేలా పంపండి.

## దరఖాస్తు దారులకు గమనిక

**వ్యక్తిగతంగా కానీ, సమూహంగా కానీ ఎన్ని ఐడియాలనైనా వ్రాసి పంపవచ్చు.**
**మీ ఐడియా/ ఇన్నోవేషన్/ సాంప్రదాయ జ్ఞానానికి సంబంధించిన సాంకేతిక వివరాలు, ఫొటోలు, వీడియోలు ఏవి వున్నా పంపాలి.**
**దరఖాస్తుదారుడు తన విద్యార్హతలు, మీ వృత్తి వివరాలను తెలియజేయాలి.**
**మీ గుర్తింపు కార్డు (ఆధార్/ ఓటర్ కార్డు/ ప్రభుత్వం నుండి పొందిన ఏదైనా) కాపీని తప్పనిసరిగా జత చేయాలి.**
**మీ పూర్తి పోస్టల్ చిరునామా తప్పనిసరిగా పంపాలి.**

**దరఖాస్తు చేయుటకు చివరి తేది 31 మార్చి, 2025**

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation,**
**C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.**
**Phone: (02764) 350001/ 02/ 03/ 04/ 05/ 06 Email: campaign@nifindia.org, Website: www.nif.org.in**

**సూచన :** వృత్తిపరమైన అనుభవం కలవారు లేదా వృత్తి కళాశాలలో చదువుకొనే విద్యార్థులు ఎన్.ఐ.ఎఫ్. నుండి ఏవిధమైన ఆర్థిక సహాయానికి కాని, పురస్కారాలకు కానీ అర్హులు కారని గమనించవలెను. అయినప్పటికీ అటువంటి వారు గ్రామస్థాయి ఇన్నోవేషన్లకి మెరుగు దిద్దినట్లయితే ఎన్.ఐ.ఎఫ్. వారిని గుర్తిస్తుంది. అర్హత వివరాలు, ఇతర మార్గదర్శకాలకై https://nif.org.in/announcement/biennial_competition సంప్రదించండి. లేదా **'పల్లెసృజన' కార్యాలయాన్ని (ఫోన్ : 040–40253096)** సంప్రదించండి.

# 'పునాది స్థాయి ఇన్నోవేషన్ల'తో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి



- వీరరాఘవ రెడ్డి

గ్రామల్లో యువతీ యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల రీత్యా ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే మన దేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి చదువులకు వెళ్తున్న యువత కేవలం 23 శాతం. అంటే 77 శాతం యువత ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ఎంతోమంది ఉపాధి కోసం ఎదురు చూపులు చూస్తున్న సంగతి అందరికీ విదితమే. తమ చదువుకు తగిన ఉపాధి లభించటం లేదని కొందరు, ఏదైనా ఉద్యోగం సాధిద్దామంటే తగినంత చదువు చదవలేక పోయామే అని కొందరు, ఏదైనా వ్యాపారం చేసుకుందామంటే బ్యాంకులు ఎలాంటి తనఖా లేకుండా తమకు రుణం ఇవ్వటం లేదని కొందరు..... ఇలా ఎన్నో రకాలుగా ఆలోచిస్తూ, ఏమి చెయ్యాలో తెలీక నిస్సహాయంగా గ్రామ యువత కాలం గడుపుతున్నారు.

ఇలాంటి యువత కొరకు తమ గ్రామంలోనే వుండి, తాము తల్లిదండ్రులపైన ఆధార పడకుండా తమ ఖర్చులకు అవసరమైన ధనాన్ని తామే సంపాదించుకోవటంతో పాటు తామే కుటుంబానికి కాస్త చేదోడుగా తయారవుతూ, తమను తిట్టిన నోళ్ళే పొగిడేలా తయారు కావడానికి అవసరమైన ఎన్నో పునాది స్థాయి ఇన్నోవేషన్లను 'పల్లెసృజన' వెలుగులోకి తెచ్చింది. ఏ పని చేస్తున్నామన్నది ముఖ్యం కాదు, తాము చేస్తున్న పని ఎంత మందికి ఉపయోగ పడుతున్నది, దానివల్ల తాము ఎంత సంపాదిస్తున్నాము, గతంకన్నా ఇప్పుడు మనపైన ఎంత గౌరవం పెరిగింది అన్నది ఆలోచిస్తే చాలు మీ భవిష్యత్తును మీరే తీర్చి దిద్దుకున్నవారు అవుతారు. ఈ పరంపరలో 2021 జులై–ఆగస్టు సంచిక నుండి యువత ఉపాధి కొరకు వెలుగులోకి వచ్చిన ఇన్నోవేషన్లను గురించి తెలియజేస్తోంది 'పల్లెసృజన'.

## మీ గ్రామంలోని పంటలకు విలువను జోడించటంతో గ్రామీణ యువతకు ఉపాధి

ప్రస్తుతం పట్టణాల్లోనే కాదు గ్రామాల్లో కూడా ఎన్నో రకాల రెడీమేడ్ ఆహార పదార్థాలను కొనుగోలు చేసి వినియోగించుకోవడం పరిపాటిగా మారింది అనటంలో సందేహం లేదు. ముఖ్యంగా పట్టణాల్లో భార్య–భర్త ఇద్దరూ ఉద్యోగులైతే ఇక వారికి తినటానికి వంట చేసుకునే సమయం కూడా ఉండటం లేదు. వారి నెల జీతాలు కూడా సంతృప్తికరంగా ఉండటంతో కొందరు హెూటళ్ళలోనే ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవటం, ఎప్పుడైనా హెూటల్ తిండి విసుగు అనిపించి నప్పుడే కాస్త ఓపిక చేసుకుని ఇంట్లోనే వంట తయారు చేసుకుందాంలే అనుకుంటారు. కానీ, అప్పుడు కూడా ఆహారంలోకి కావలసిన పదార్థాలను స్వయంగా తయారు చేసుకునే అవకాశం, తీరిక లేక రెడీమేడ్ పదార్థాలపైనే ఎక్కువ ఆధార పడుతూ ఉంటారు. ఉదాహరణకు టమోట కచప్ మరియు సాస్, కొబ్బరి పొడి, టమోట పౌడర్, సాంబార్ పౌడర్, రసం పౌడర్ ఇలా ప్రతి వంటలో ఆఖరికి వంట చివర వేసుకునే పోపు కూడా రెడీమేడ్‌గా తయారై వచ్చింది అంటే ఆలోచిస్తే ఈ రెడీమేడ్ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారం ఏ స్థాయిలో ఉందో గమనించవచ్చు.

ఈ సమస్యకు పరిష్కారం పట్టణాల్లోని పెద్ద పెద్ద కర్మాగారాల లోనే కాకుండా ఆహార పదార్థాలు పండే గ్రామం నుండే ఈ రెడీమేడ్ ఉత్పత్తులు కూడా బయటి మార్కెట్ లోకి వెళ్ళాలి. అప్పుడే కల్తీ లేని స్వచ్ఛమైన ఆహార పదార్థాలు కొంత వరకు సమాజానికి అందించ గలము అన్న సంకల్పంతో హర్యానాకు చెందిన ధరమ్‌వీర్ కాంభోజ్ అనే ఇన్నోవేటర్ "మల్టీ పర్పస్ ఫుడ్ ప్రాసెసింగ్" యంత్రాన్ని తయారు చేశాడు.



ఇతను ఈ యంత్రాన్ని తయారు చెయ్యటానికి ఏర్పడ్డ సమస్యలు ఏమిటంటే ఔషధాలకు ఉపయోగించే కొన్ని తినగలిగిన, కొన్ని తినలేని ఫలాల నుండి రసం, గుజ్జు, నూనెలు, సారము తీయటానికి; కలపటము, దంచటము, ఉడకబెట్టడము, పిండటము లాంటి అనేక ప్రక్రియలు చేయాల్సి ఉంటుంది. ఔషధ మరియు ఆహార పదార్థాలను తయారు చేసే సంస్థలు తమ ఉత్పత్తులను తయారు చేయటం కొరకు పైన చెప్పిన పనులను చేయటానికి వేర్వేరు యంత్రాల ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ ఒకే యంత్రంలో ఎక్కడా ఉండవు. ఈ సమస్య పరిష్కారానికి ధరమ్‌వీర్ కాంభోజ్ పైన చెప్పిన పనులన్నీ ఒకే ఒక పరికరం ద్వారా చేయగలిగే యంత్రాన్ని రూపొందించాడు. ఈ యంత్రం గ్రామీణ యువత పాలిట ఓ వరంగా చెప్పుకోవచ్చు.

**ఉదా.:** 1. ఈ యంత్రంలో టమోటాలను ఉపయోగించి టమోట ఎసెన్స్, టమోట సాస్, టమోట కచప్, టమోట సూప్, టమోట పౌడర్‌లను వేరువేరుగా తయారు చేసుకోవచ్చు. వీటిని మార్కెట్‌లో అమ్ముకుంటే సాధారణంగా కిలో టమోటాకు వచ్చే 20 రూపాయల ఖరీదును 100 నుండి 200 రూపాయలకు మార్చుకోవచ్చు!

2. అదేవిధంగా ఉసిరి కాయలను ఉపయోగించి ఉసిరి ఒరుగులు, ఉసిరి పొడి, ఉసిరి జామ్, ఉసిరి నూనె, ఉసిరి ఎసెన్స్, ఉసిరి లడ్డు లాంటి ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చు. ఇక్కడ గమనించాల్సింది చాలా శాతం ఆయుర్వేద మందులలో ఉసిరి మూల పదార్థం.

ధరమ్‌వీర్ కాంభోజ్ తయారు చేసిన యంత్రం చాలా తేలికగా, ఎక్కడికైనా సరే సులభంగా తీసుకు వెళ్ళడానికి వీలైన విధంగా





ఉంటుంది. దీని సహాయంతో అనేక రకాల పళ్ళు, కూరగాయలు, ఔషధ మొక్కలు, విత్తనాల నుండి అనేక ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చు. దీనినే ప్రెషర్ కుక్కర్‌గా కూడా ఉపయోగించవచ్చు. దానికై వేడిని నియంత్రించి, తగిన వేడి కాగానే దానంతట అదే ఆగిపోయే సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశాడు. ఔషధ మొక్కలు, పూలు, ఆకులను కూడా ఇందులో వేసి, వాటినుండి అవసరమైన వివిధ రకాల ఉత్పత్తులను సులభంగా ఇంట్లో ఉండే మహిళలే తయారు చేసుకోవచ్చు.

ఈ యంత్రం సింగల్ ఫేస్ కరెంటుతోను, త్రీఫేస్ కరంటుతో కూడా పని చేసేలా రెండు రకాలుగా తయారు చేశాడు. దీనికి గంటకు ఒకటిన్నర యూనిట్ల కరెంటు ఖర్చవుతుంది. ఇది దాదాపు 125 కిలోల బరువు ఉంటుంది. దీనికి చక్రాలను ఏర్పాటు చేయటం వలన ఎక్కడికైనా సులభంగా లాక్కెళ్లవచ్చు. దీని మోటారు 1440 ఆర్‌పియంతో తిరుగుతుంది. రోటరు వేగం 360 ఆర్‌పిఎం ఉంటుంది. మొదటి రకం మాడల్‌లో గంటకు 50 కిలోల రసం, రెండో రకం మాడల్‌లో గంటకు 150 కిలోల రసం తీయవచ్చు. రెండు హీటర్లు కలిగి, దానంతట అదే వేడిని నియంత్రించుకునే విధానం అమర్చబడిఉంది. ఈ యంత్రం తయారు చేసినందుకు గాను 2009లో ఎన్ఐఎఫ్ వారి 5వ జాతీయ స్థాయి ఇన్నోవేషన్‌లు మరియు సాంప్రదాయ పరిజ్ఞాన పోటీలలో భాగంగా భారత రాష్ట్రపతి పురస్కారం అందుకోవడం జరిగింది.

**ఈ యంత్రం ప్రత్యేకతలు:**

- వేడిని నియంత్రిస్తూ ఉడకబెట్టే పద్ధతి.
- పళ్ళు, పూలు, కూరగాయలు, ఔషధ దినుసులు, మొక్కలు, ఆకులు లాంటి అనేక రకాల పదార్థాలను విలువ ఆధారిత వస్తువులుగా మార్చుకోవచ్చు.
- అలోవీరను ఉపయోగించి హెర్బల్ జ్యూస్, హెయిర్ జెల్, ఫేస్ వాష్, షాంపూ, హ్యాండ్ వాష్, ఎక్స్‌ట్రాక్ట్‌లను తయారు చేసుకోవచ్చు.
- మామిడి పళ్ళు, కాయలను ఉపయోగించి జ్యూస్, చట్నీ, జామ్, పౌడర్‌లను తయారు చేసుకోవచ్చు.
- ఉసిరిని ఉపయోగించి పౌడర్, పొడి, జ్యూస్, హెయిర్ ఆయిల్, జామ్, తీపి పదార్థాలు, లడ్డూలు చేసుకోవచ్చు.
- తులసి, అశ్వగంధ, శతావరి లాంటి మూలికలను ఉపయోగించి రసాలు, పొడులు చేసుకోవచ్చు.
- గులాబి, మల్లె, ల్యావెండర్ లాంటి పూలను ఉపయోగించి సెంటు





లాంటివి తయారు చేసుకోవచ్చు.

సాధారణంగా టమోట ప్రతి ప్రాంతంలో పండిస్తూ ఉంటారు. దీనికి ఒక్కోసారి విపరీతమైన ధర మార్కెట్‌లో పలుకుతుంది. అటువంటి సమయంలో దాని జోలికి వెళ్ళకండి. చాలా ఎక్కువ సార్లు టమోటకు మార్కెట్‌లో అస్సలు ధర పలకదు. అటువంటి సమయంలో కనీసం తెంపిన కూలీలు కూడా గిట్టుబాటు కావని రైతులు పంటను అలాగే వదిలేస్తూ ఉంటారు. అటువంటి సమయంలో రైతులకి ఈ యూనిట్ ఏర్పాటు చేసుకున్న యువత కనీస ధర ఇచ్చినట్లయితే వారు సంతోషంగా తమ పంటను తీసుకు వచ్చి మీకు అప్పజెపుతారు. వాటితో పైన చెప్పిన 4-5 రకాల ఉత్పత్తులను తయారు చేసి, మార్కెట్‌కు తరలించడం వల్ల మంచి లాభాలను ఆర్జించవచ్చు. నేరుగానే అమ్మాల్సిన అవసరం లేదు. ముందుగా ఒప్పందం చేసుకుంటే హోల్‌సేలర్లు ఎంతోమంది వీటిని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంటారు.

అలాగే ఉసిరి, రకరకాల పండ్లు, ఏ సీజన్‌లో లభించే వాటిని ఆ సీజన్‌లో తయారు చేసి ఎటువంటి కల్తీలకు పాల్పడకుండా నాణ్యమైన సరుకును అందించినట్లయితే, కొనుగోలు దారులు కూడా మీ ఉత్పత్తుల కు మంచి డిమాండు రావటం వల్ల మిమ్మల్నే సంప్రదించి, వారికి కావలసిన ఉత్పత్తులను తయారు చేయించే పరిస్థితికి మీరు చేరు కుంటారు. అప్పుడు మీరు స్థాపించిన ఈ గ్రామీణ ఉపాధి విజయ బాటలో నడవటంతో పాటు సమీప గ్రామాల యువతకు మార్గదర్శకులు గా నిలుస్తారు. ప్రభుత్వాలు కూడా మీకు ఎటువంటి హామీ లేకుండా సహాయ సహకారాలు తప్పక అందిస్తారు.

కాబట్టి గ్రామీణ యువతీ యువకుల ఉపాధి కల్పనకి ఇదొక చక్కటి మార్గంగా సూచిస్తోంది పల్లెసృజన. దీని ద్వారా తయారయ్యే



టందుకు అవసరమైన ముడి సరుకులు అన్నీ మీ గ్రామంలోనే లేదా పరిసర గ్రామాల్లోనో పండేవే. ఏ సీజన్‌లో ఆ సీజన్ పంటలు, పండ్లు, కూరగాయలు కొని వాటికి విలువను జోడించి, కాస్త తెలివితో మార్కెటింగ్ చేసుకో గలిగితే అటు రైతులకి, ఇటు మీకు మంచి లాభాలు చేకూరుతాయి. ఇక్కడ యువత గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఎటువంటి కల్తీలు లేని స్వచ్ఛమైన ఆహార పదార్థాలను సమాజానికి అందిస్తున్నామన్న మంచి భావం మీ మదిలో మెదులుతుంది అనటంలో ఎటువంటి సంశయం లేదు. గ్రామంలోని యువతీ యువకులు ఒక సమూహంగా ఏర్పాటు చేసుకుని, కొందరు పంటల కొనుగోలు విషయం చూసుకోవడం, మరి కొందరు ఊర్లో ఈ యంత్రం ద్వారా ఆ పంట ఉత్పత్తులకు విలువను జోడించడం, మరి కొందరు మంచి ఆకర్షణీయమైన ప్యాక్‌లో భద్రపరచడం చేస్తే ఇంకొంతమంది వాటిని మార్కెట్‌కు తరళించే పనిలో నిమగ్నమైతే అద్భుతమైన ఉపాధి మీ గ్రామం లోనే లభిస్తుందనటంలో ఎటువంటి సందేహము లేదు.

సాధారణంగా ప్రస్తుత సమాజంలో యువత చదువుకున్న వారు, చదువుకోని వారు కూడా తమ సమయాన్ని సక్రమ మార్గంలో వినియోగించుకోకుండా వృధా చేస్తూ తమకి, తమ కుటుంబానికి, సమాజానికి కూడా వీరి భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్నార్థకంగా మిగిలి పోతున్నారు. అలాంటి యువత తమ చదువుతో సంబంధం లేకుండా కొంత ఉత్సాహం ఉంటే చాలు, తన కాళ్ళమీద తాను నిలబడాలన్న కోరిక ఉంటే చాలు, ఇంకొకరికి భారం కాకూడదు అన్న తపన ఉంటే చాలు పైన సూచించిన ఉపాధి మార్గాలలో ఏదో ఒకటి ఎంచుకొని తమ కాళ్ళపై తాము నిలబడటమే కాక, తమ ఖర్చులు తాము సంపాదించు కోవటమే కాకుండా, ఇంకొందరికి ఉపాధి కలిగించటంతో పాటు తన కుటుంబానికి, చుట్టు ప్రక్కల వారికి, గ్రామానికి కూడా ఆర్థికంగా పుష్టి చేకూర్చే కార్యక్రమానికి నాంది పలక వచ్చు.

ఈసారి మీరు మిత్రులతో కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకునే సమయంలో ఈ యంత్రాన్ని గురించి కూడా ప్రస్తావించి, చర్చించి, నలుగురికీ ఆమోదకరమైన ఒక నిర్ణయాన్ని తీసుకోండి.

ఈ 'మల్టీపర్పస్ ఫుడ్ ప్రాసెసర్'ను ఏర్పాటు చేసుకుని ఆదర్శప్రాయంగా జీవితాన్ని గడపాలి అనుకునే వారు మరిన్ని వివరాల కొరకు 'పల్లెసృజన'ను సంప్రదించండి. ●

**సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు :**

**వీర రాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904.**

**సుభాష్ చందర్, ఫోన్ : 96528 01700**

విశేషాలు

# మార్చి - ఏప్రిల్ 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాల చిత్రాలు



22 మే , 2024 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 'టిఎస్ఐసి' సంస్థ ప్రతినిధులు పల్లెసృజన కార్యాలయాన్ని సందర్శించి, పునాది స్థాయి ఇన్నోవేషన్లను పరిశీలించి, వాటి వివరాలను సేకరించడం జరిగింది.



11 జూన్, 2024న కె.జి. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 'రూరల్ ఇన్నోవేషన్స్ ఎక్స్‌పో' లో "పల్లె సృజన" బృందం పాల్గొన్నప్పటి చిత్రం.



12 జూన్, 2024న 'గుణపతి యూట్యూబ్ ఛానల్' వారు 'పల్లెసృజన' కార్యాలయాన్ని సందర్శించినప్పటి చిత్రం.



10 మే, 2024న హైదరాబాద్ లోని 'ఉయ్ హబ్' సంస్థ సభ్యులు పల్లెసృజన కార్యాలయాన్ని సంప్రదించినపుడు వారికి గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లను గురించి తెలియజేస్తున్న బ్రిగేడియర్ గణేశం.



పర్యావరణ వేత్త 'కొమెర జాజి' గ్రామాల్లోని పాఠశాలలకు వెళ్ళి అక్కడి విద్యార్థులకు అడవులు, వాటి ఉపయోగాలు, వాటివల్ల మానవాళికి జరిగే లాభాలను గురించి, అడవులను విస్తరించడానికి మొక్కలు నాటాల్సిన ఆవశ్యకతను, పల్లెసృజన చేస్తున్న పనులను వారికి పూర్తిగా అవగాహన కల్పిస్తూ, వారిచేతనే తాను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కోటి విత్తన బంతుల వితరణ' లో ఇందులో భాగంగా 19 జూన్, 2024న పల్నాడు జిల్లాలోని పేట సన్నిగండ్ల గ్రామ శివారులో గల 'పోతురాజు గుట్ట' ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే విత్తన బంతులను తయారు చేయించి, అడవుల పట్ల వారిలో అసగాహన పెంచడమైనది.











10 జూన్ 2024న జనగామ లోని చేనేత కుటుంబాలను సందర్శించి, వారి సాధక బాధకాలతో సంవేదన పొంది, వారిలో 'మోద ఫెడల్ లిఫ్టింగ్ మిషన్' లబ్ధిదారులైన నేత కుటుంబాలతో SIDBI జాతీయ అధికారులు చర్చిస్తున్న దృశ్యాలు.



INTELLECTUAL PROPERTY INDIA

The Patent Office, Government Of India
Patent Certificate

Patent No : 477016
Application No : 900/CHE/2015
Date of Filing : 25/02/2015
Patentee : Kadivendi Mahipalchary

It is hereby certified that a patent has been granted to the patentee for an invention entitled IMPROVED POWER WEEDER as disclosed in the above mentioned application for the term of 20 years from the 25th day of February 2015 in accordance with the provisions of the Patents Act,1970.

Date of Grant : 05/12/2023

Controller of Patents

Note - The fees for renewal of this patent, if it is to be maintained, will fall / has fallen due on 25th day of February 2017 and on the same day in every year thereafter.

పల్లెసృజన ఇన్నోవేటర్ మహిపాల్ చారి అభివృద్ధి చేసిన 'పవర్ వీడర్'కు భారత ప్రభుత్వ 'ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా' వారు "పేటెంటు"ను మంజూరు చేశారు.



23 జూన్, 2024న కర్నూలు జిల్లా, సి-బెళగల్ మండలం లోని కొండాపురం గ్రామ రైతులకు 'పల్లెసృజన' కార్యక్రమాలను, విషాహార రహితంగా పండించడానికి వివిధ సృజనాత్మక రైతుల ద్వారా వెలుగులోకి వచ్చిన విషయాలను గురించి వివరించి, రసాయన రహితంగా పండించే పద్ధతులను, పెట్టుబడి తగ్గేందుకు అవలంభించ వలసిన విధానాలను రైతులకు వివరిస్తున్న 'పల్లెసృజన' సభ్యుడు వీరరాఘవ రెడ్డి.

# 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు



**లైఫ్ (LiFE)**
**పర్యావరణ రక్షణకై జీవన విధానం**
**(Lifestyle for Environment)**

పర్యావరణంపై మానవుల ప్రభావం తగ్గించడానికై అంతర్జాతీయంగా వివిధ స్థాయిలలో అనేక సంస్థలు, కూటములు పని చేస్తున్నాయి. తమతమ పరిధులలో పని చేసే ఈ వ్యవస్థలు వాతావరణ పాలనకి శాస్త్రీయ, ఆర్థిక, రాజకీయ రూపాలలో సహాయం అందిస్తాయి. ఈ నియంత్రణ వ్యవస్థల ఏర్పాటుకి, ఖర్చు చేసిన వనరులకి, శ్రమకి తగ్గ ఫలితాలు అందటం లేదు. కారణం తీసుకున్న నిర్ణయాలు, కల్పించుకున్న ఒప్పందాలు సరియైన పద్ధతిలో అమలు కావటం లేదు.

(గత సంచిక తరువాయి)

❀ 'సుమంగళం' (ప్రపంచ శ్రేయస్సు) సుస్థిర చట్రానికి విశ్వసూత్రం. ఇందులో వ్యక్తులకు, సమాజాలకు ఆచరణ యోగ్యంగా ఉన్న కొన్ని విలువలు, ఆలోచనలు, పద్ధతులు ఉండాలి. ఈ విధంగా చేస్తే సుస్థిరతకి సంపూర్ణంగా దోహద పడటానికి అవకాశం ఏర్పడుతుంది. 'కరుణ, కృతజ్ఞత, వైవిద్యాన్ని గౌరవించటం, బాధ్యత తీసుకోవటం, వికేంద్రీకరణ, సామరస్యము, దూర ప్రాంతాల నుండి కాక స్థానికంగా దొరికే వనరులను ఉపయోగించటము' మొదలైన విలువల ద్వారా ప్రవర్తన సూచికలు, లక్ష్యాలు, ప్రగతి స్థాయి మొదలైనవి అంచనా వేసుకోవచ్చు.

❀ విలువల ఆధారిత సుస్థిర పద్ధతుల చట్రం ద్వారా హక్కుల ఆధారంగా కాక బాధ్యతల ఆధారంగా మౌళిక మార్పు చేసి ప్రపంచ పర్యావరణ నియంత్రణ సాధించాలని కోరుకోవటమే 'లైఫ్' ఉద్దేశ్యం.

2. **'లైఫ్' కి సంబంధించిన జ్ఞాన సంగ్రహాలయాన్ని ఏర్పాటు చేయటం** - 'జి-20' సభ్య దేశాల వ్యాపార సంస్థల, సమూహాల, వ్యక్తుల మంచి పద్ధతులను క్రోడీకరించి, ఒక జ్ఞాన సంగ్రహాలయం ఏర్పాటు చేసుకోవాలి. ఇటువంటి జ్ఞాన సంగ్రహాలయం వ్యక్తుల, గుంపుల జీవన విధానాలలో మార్పులు తీసుకు రావటానికి అభివృద్ధి మార్గదర్శకాలు నిర్దేశించటానికి, ప్రకృతిని సంరక్షించటానికి, కార్బన్ ఫుట్ ప్రింట్స్‌ని తగ్గించటానికి దోహద పడతాయి.

3. **ప్రపంచ స్థాయిలో విధాన నిర్ణయాలు** చేసేటప్పుడు పునాది స్థాయి ఇన్నోవేషన్ల (గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్స్)ను మానవాళికి సేవ చేసే ఒక ప్రత్యేక సంపద గా గుర్తించాలి. వీటిని మిగతా ఇన్నోవేషన్లతో కలుపకుండా ప్రత్యేక రకంగా పరిగణించాలి. మానవాళికి పునాది స్థాయి ఇన్నోవేటర్లు అతి ముఖ్యమైన ఆస్తి. తక్కువ వనరులతో ఎక్కువ ఫలితాన్ని చూపించి ఆర్థికాభివృద్ధిలో ప్రత్యేకమైన పాత్రను ఈ ఇన్నోవేషన్లు పోషిస్తున్నాయి. ఆర్థిక చట్ర పద్ధతిలో ఉన్న 6 కార్యాలలో మూడింటిని ఈ ఇన్నోవేటర్లు సంపూర్తిగా అమలు చేస్తున్నారు. ఆర్థికాభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించే 'తిరిగి వాడటం (రీ యూజ్), తిరిగి ఉపయోగం (రీ సైకిల్), మరమ్మత్తు (రిపేర్)' ఈ మూడింటిని పాటించే వారు పునాది స్థాయి ఇన్నోవేటర్లు. పర్యావరణ సమస్యల పరిష్కారంలో వారు చేస్తున్న కృషికి సముచిత స్థానమివ్వటం మన తక్షణ కర్తవ్యం.

4. **స్థానిక వినియోగదారుల** కొరకు స్థానికంగా కాలాల వారిగా లభించే ఆహారాన్ని ప్రోత్సహించటం. 'జి-20' సభ్య దేశాలు స్థానికంగా పండించి, ప్రక్రియ చేసి, నిలువ చేసి, విలువ జోడించిన ఆహార పదార్థాలను తమ ప్రజలు వాడేలా ప్రచారం చేస్తూ ప్రోత్సహించాలి. ఇది మానవుల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో శ్రేయస్కరం. స్థానిక వస్తువులను స్థానికంగా వాడితే రవాణా, ఇంధన ఖర్చులు కూడా ఆదా అవుతాయి. స్థానికంగా పండే ఆహారాన్ని స్థానికంగానే వినియోగిస్తే ప్రాంతాల వారీగా లభించే ప్రత్యేకమైన పంటలు, పళ్ళు, కూరగాయల రకాలను సంరక్షించిన వాళ్ళమవుతాం. పైగా కాలాల వారి ఆహార వినియోగంతో పంటలను సంరక్షించటానికి వినియోగించే రసాయనాల వాడకం తగ్గి, తాజా మరియు ఆరోగ్య దాయకమైన ఆహారం అందించవచ్చు.

5. **ప్రస్తుత ఆధునిక అలంకరణ, దుస్తుల** స్థానంలో ప్రకృతిసిద్ధమైన అలంకరణ, దుస్తులకు ప్రోత్సాహం : ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ మొత్తం 10% కర్బన ఉద్గారాలకి కారణం అవుతోంది. ఇది అంతర్జాతీయంగా విమానాలు, వర్తకపు ఓడలు విడుదల చేసే కర్బనం కన్నా ఎక్కువ. 'జి-20' సభ్య దేశాలు అన్ని విధాలా పర్యావరణానికి, ప్రకృతికి హాని చేయని సుస్థిర ఫ్యాషన్ పద్ధతులను, అలంకరణ సామగ్రిని ప్రోత్సహించాలి. ఈ పరిశ్రమలో ఉండే వస్తువులకి, తయారు చేసే పద్ధతులకి, వాటాదారులకు, విధాన నిర్ణయాలు చేసేవాళ్ళు, కంపెనీలు, వినియోగదారులు వీరంతా కర్బన తటస్థత ఆధార ఫ్యాషన్ సెక్టార్ ను ప్రోత్సహించాలి. దీంతో సమానత్వము, సామాజిక న్యాయము, జంతు సంరక్షణ, పర్యావరణ సంరక్షణ వైపు దృష్టిని కేంద్రీకరించాలి.

6. **బాధ్యతాయుత వ్యర్థాల విసర్జన** మరియు విచక్షణతో కూడిన వినియోగాన్ని ప్రోత్సహించడం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చెత్తను సేకరించటం-వేరు చేయడం చాలా వరకు అనధికారిక రంగంలోనే జరుగుతోంది. దీనిని అధికారిక రంగంతో సంబంధాలు పటిష్ఠపరిచి, మెరుగుపడేలా చేయాలి. వ్యర్థాల యాజమాన్యం సక్రమంగా పని చేయకపోవటానికి కారణం సరియైన అవగాహన, విద్య లేకపోవటం. ఈ వ్యర్థాల సమస్యను అధిగమించటానికి శుభ్రతలో గౌరవం ఉందనే భావన, అది మన బాధ్యత అనే ఆలోచన, బాధ్యతగా వ్యవహరించిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం మొదలైన చర్యలతో మన పట్టణాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు.

(సశేషం - వచ్చే సంచికలో.....)

# ప్రయోగాల ప్రభాకర్ మరో సృష్టి 'పసుపు ఉడికించే కుక్కర్'

## తక్కువ ఖర్చు - తక్కువ సమయం - ఎక్కువ నాణ్యత



- వీర రాఘవ రెడ్డి

'పసుపు' ప్రతి ఇంటా తప్పక ఉపయోగించే వంటింటి పదార్థం. పసుపు రంగు తెలియని వారుండరు. పూర్వం దీన్ని బంగారంతో పోల్చేవారు. బంగారం రంగులో ఉంటుంది కాబట్టి దీనికి అదే స్థాయి ఆపాదించ బడింది. పసుపు వేయని వంట రుచించదు. కేవలం వంటలలోనే కాదు దీన్ని ఔషధంగా విరివిగా వాడుతారు. మనిషికి లేదా పశువుకు గాయం అయి రక్తం ఓడుతుంటే చాలు ప్రతి ఒక్కరు ముందుగా చెప్పే మాట 'పసుపు వేయండి' అని. పసుపు వేసిన వెంటనే రక్తస్రావం ఆగిపోతుంది పూర్వం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి తెలిసిన చిట్కా ఇది. ఇక మన సాంప్రదాయ, శుభ కార్యాలలో 'పసుపు' లేని కార్యమంటూ ఉండదు అంటే అది అతిశయోక్తి కాదు. అందుకే పసుపును 'శుభ సూచకంగా' వర్ణిస్తారు.

అలాంటి పసుపు తయారు కావటానికి రైతులు పడే కష్టాలు వర్ణణాతీతం. పసుపును పండించటం ఒక ఎత్తయితే దాన్ని ఉపయోగించడానికి అనువుగా మార్చడం మరోయెత్తు. ఈ ప్రక్రియలో ప్రధానమైనది పసుపును వండటం (ఉడికించటం). ఆ తర్వాత దాన్ని ఆరబెట్టి, దానికి పాలిష్ చెయ్యటం. ఈ ప్రక్రియలన్నీ అయిన తర్వాతనే మనకు మార్కెట్‌లో లభించే పసుపు. ఆ పసుపు రంగులో ఏమాత్రం తేడా ఉన్నా దాన్ని మనం కొనుగోలు చెయ్యం. అంటే రైతు చేసే పనిలో నాణ్యత లేకుంటే పసుపు మంచి రంగులో కనిపించదు, మంచి రంగులేని పసుపుకు మార్కెట్‌లో ధర లభించదు. ఈ పసుపు తయారు చేసే పనులలో ప్రధానమైనది పసుపు వండటం.

ఈ పనికి పూర్వం పసుపు పండించిన పొలంలోనే పంట నూర్పిడి చేసిన తర్వాత ఆ పసుపును ఒకచోటకు చేరుస్తారు. అక్కడే ఒక పెద్ద గొయ్యి తీసి పొయ్యి తయారు చేసుకుంటారు. దానిపైన పెద్ద బాణ పెట్టి, అందులో నీరు, పసుపు కొమ్ములను వేసి, క్రింద వంట చెరుకుతో మంట పెడుతూ ఉంటే ఆ పసుపు గంట నుండి రెండు గంటల సమయానికి ఉడుకుతుంది. పైగా వేలకొద్ది లీటర్ల నీరు ఆ పద్ధతి ద్వారా ఉపయోగించాల్సి వచ్చేది. ఆ తర్వాత ఆ బాణాను పక్కన దింపి దాన్ని ఆరబెట్టేవారు. ఆ ఉడకటంలో ఏమాత్రం తేడా వచ్చినా, పసుపు నాణ్యత కోల్పోతుంది. పసుపును ఉడికించే వ్యక్తి కూడా ఎంతో సాంకేతిక జ్ఞానం, అనుభవం కలిగిన వాడై ఉండాలి. ఈ ప్రక్రియకు అప్పట్లో కనీసం 8 నుండి 10 మంది కూలీల అవసరం కలిగేది.

ఆ తర్వాత కొంత కాలం క్రితం కొన్ని యంత్రాలు ఈ కష్టాలను కొంత వరకు తగ్గించినా, ఆ యంత్రాలు సామాన్య రైతు కొనే పరిస్థితి ఉండేది కాదు. పెద్ద కమతాలున్న రైతులు అయితే ఒక పెద్ద బాయిలర్‌ను కొనుగోలు చేసి తమ పసుపును తయారు చేసే వారు కానీ, చిన్న రైతులకు అంత పెద్ద బాయిలర్ కొనే స్థోమత ఉండదు. ఈ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచనతో 'పల్లెసృజన'కు చిరపరిచితుడైన తెలంగాణకు చెందిన జగిత్యాల జిల్లా, మెట్‌పల్లికి చెందిన "అల్లాడి ప్రభాకర్" పసుపును ఉడికించేందుకు ఒక కుక్కర్‌ను తయారు చేశాడు. దీని తయారు చేయటం వల్ల పూర్వం మానవ శ్రమతోను, ఇటీవల వచ్చిన బాయిలర్‌ల కన్నా తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో ఎక్కువ నాణ్యమైన పసుపును తయారు చేసే అవకాశాన్ని కలిగించాడు ప్రభాకర్.

ఈ కుక్కర్‌ను ఉపయోగించేందుకు ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు చాలు. ఎక్కువ కలప అవసరం లేదు. ఎక్కువ నీరు కూడా అవసరం లేదు. ఈ కుక్కర్ పరిమాణం కూడా చాలా చిన్నగా ఉండటం వల్ల ఎక్కడికైనా సులభంగా తీసుకు వెళ్ళవచ్చు. కాబట్టి పొలంలో పసుపు నూర్పిడి చేసిన తర్వాత దాన్ని మొత్తం ఒకచోటకు చేర్చేందుకు కూడా



పసుపు ఉడికించే పూర్వపు పద్ధతి

శ్రమ పడాల్సిన అవసరం లేకుండా, పొలంలో అక్కడక్కడా కుప్పలుగా ఏర్పాటు చేస్తే చాలు. ఈ కుక్కర్‌నే వాటి వద్దకు సులభంగా తీసుకు వెళ్ళి ఎక్కడికక్కడే పసుపును ఉడికించవచ్చు.

పసుపును పొలం నుండి తీసిన తర్వాత వాటికి కొంత మట్టి అంటుకొని ఉంటుంది కాబట్టి ఈ పసుపు ఉడికించిన తర్వాత ఆ మట్టి ఒకచోటకి చేరి, దాన్ని బయటకు పంపేందుకు కూడా ఏర్పాటు చేశాడు. ఈ కుక్కర్ ద్వారా 60 కిలోల పసుపు ఉడికించటానికి కేవలం 25–30 నిమిషాలకు మించి సమయం పట్టదు. కలప, నీరు కూడా చాలా తక్కువగా ఉపయోగించబడుతుంది. పసుపు ఉడికిన తర్వాత బయటకు తీయటానికి కూడా ఎక్కువగా కష్టపడాల్సిన అవసరం ఉండదు. పుసుపు కూడా చాలా నాణ్యతగా ఉంటుంది.

ఈ యంత్రం పూర్తిగా ఇనుముతో తయారు చేయబడింది. దీని బరువు సుమారు 200 కిలోళు ఉండటం వల్ల రైతులు ఈ యంత్రాన్ని ఎక్కడికి అయినా సులభంగా తీసుకు వెళ్ళవచ్చు. ఒకటి రెండు ఎకరాల్లో పసుపు పండించే రైతులకు ఈ యంత్రం చాలా ఉపయోగ కరంగా ఉంటుంది. అవసరాన్ని బట్టి ఇలాంటి యూనిట్‌లు రెండు లేదా మూడు ఏర్పాటు చేసుకున్నట్లయితే మధ్యరకం రైతులకు కూడా చాలా తక్కువ సమయంలో పని పూర్తి చేసుకోవచ్చు. ఇతర బాయిలర్‌లతో పోలిస్తే ఈ యంత్రం చాలా తక్కువ కట్టెలు, తక్కువ నీటితో ఉడికించటం జరుగుతుంది. వ్యవసాయ వ్యర్థాల ద్వారా ఈ బాయిలర్‌ని ఉపయోగించవచ్చు. పూర్వపు పద్ధతిలోను, ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న యంత్రాల లోను ఉడికిన పసుపును బయటకు తీయాలంటే ఇద్దరు లేదా నలుగురు బలమైన దారుఢ్యం కల వ్యక్తులు ఆ ఉడికిన పసుపు బాణను తీసుకు వెళ్ళి పక్కన ఆరబెట్టేందుకు వేయాల్సి వచ్చేది. ఈ యంత్రంలో అలాంటి అవసరం ఏమీ లేకుండా, యంత్రానికి రెండు వైపుల హ్యాండిల్ ఏర్పాటు చేయటం వల్ల దాన్ని తిప్పితే ఉడికిన పసుపు బాణ బయటకు ఏటవాలుగా వస్తుంది. అందులో నుండి పసుపును ఒక ట్రాలీలోకి వేసుకుని, ట్రాలీని తోసుకుంటూ వెళ్ళి ఆరబెట్టే చోట ఒక వ్యక్తి సులభంగా, ఎటువంటి శ్రమ లేకుండా చేసే సదుపాయం కల్పించాడు ప్రభాకర్. పాత పద్ధతిలో పసుపు ఉడికించిన తర్వాత వందలు, వేల లీటర్ల ఆ నీటిని వృధాగా బయట పారపోవడం వల్ల పసుపులో ఉన్న 'కర్కుమిన్' లాంటి విలువైన లవణాలు కూడా ఆ నీటి ద్వారా కోల్పోయే అవకాశం ఉండేది. కానీ ఈ యంత్రంలో ఉపయోగించేది కేవలం 20–25 లీటర్ల నీరు మత్రవే. ఆ నీటిని కూడా వృధాగా బయట పారపోయకుండా, సులువుగా పసుపుని బయటకు తీసుకోవచ్చు. దీనివల్ల పసుపులో ఉన్న నాణ్యత మరియు కర్కుమిన్ శాతం మెరుగ్గా ఉంటుంది. పసుపును ఎక్కువసార్లు ఉడికించిన తర్వాత నీటి కడాయిలో కొంత మట్టి, ఇసుక పేరుకోవడం జరుగుతుంది. ఆ మట్టిని పొయ్యిమీద మండే సమయంలోనే సులభంగా శుభ్రపరిచే విధంగా డ్రెయిన్ అవుట్ పైపు కనెక్షన్ కూడా ఏర్పాటు చేయబడింది.

ఈ విషయాన్ని నిజామాబాద్ లోని 'పసుపు పరిశోధనా సంస్థ' వారు కూడా ఈ యంత్రాన్ని తమ కార్యాలయంలోనే దాదాపు 40 రకాల పసుపు ను ఉడికించి, అన్ని విధాలు ఈ యంత్రం చాలా బాగా పని చేస్తుందని, దీన్ని ఉపయోగించడం వల్ల తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ నాణ్యత గల పసుపును తయారు చేయవచ్చు అని కితాబునిచ్చారు.

ఈ బాయిలర్ కుక్కర్ ఖరీదు కూడా కేవలం 36 వేల రూపాయలు మాత్రమే. ఆర్డరు ఇచ్చిన ఒక వారం రోజుల్లోనే యంత్రాన్ని వినియోగదారులకు అందజేస్తాడు ఇన్నోవేటర్ ప్రభాకర్. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పసుపు పండించే రైతులు పసుపును ఉడికించేందుకు అవసరమైన కూలీలు లభ్యం కాని పరిస్థితుల్లో పసుపు పంటకు ప్రత్యామ్నాయ పంటలను వెతుక్కోవటం జరుగుతోంది. ఇక ఇప్పుడు ఈ పంటను పండించేందుకు ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం లేదు కాబట్టి మళ్ళీ రైతాంగం పసుపు పంట వైపు మొగ్గు చూపుతారని, ఈ కుక్కర్‌ను ఉపయోగిచుకుని, నాణ్యమైన పసుపు పంటను పండించుకో వాలని కోరుతోంది. పల్లెసృజన. ●

**ఇన్నోవేటర్ అల్లాడి ప్రభాకర్, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా. ఫోన్ : 94400 37475, 94929 82855**



ప్రభాకర్ బాయిలర్‌తో ఉడికించే పద్ధతి



# పల్లె జ్ఞానం

**రెండుసార్లు నాటు వేయటం ద్వారా 'క్యాబేజి, క్యాలీఫ్లవర్' పంటల అధికోత్పత్తి:**

ఒరిస్సాలోని సుందర్‌ఘర్ ప్రాంతం లోని స్థానిక కొండజాతి వారు క్యాలిఫ్లవర్, క్యాబేజీ పంటల అధికోత్పత్తికి ఈ పద్ధతిని ఉపయోగిస్తున్నారు. ముందుగా విత్తనాలను నారుమడిలో పోస్తారు. అందులో మొక్కలు మారాకులు మొలకెత్తి మారాకులు వేసిన తర్వాత ఆ మొలకలను జాగ్రత్తగా తీసి ఇంకొక నారుమడిలో నాటాలి. అక్కడ మొక్కకి దాదాపు ఎనిమిది నుండి పది ఆకులు వచ్చేవరకు ఉంచాలి. ఆ తర్వాత వాటిని తీసి పొలంలో నాటితే ఆ మొక్క బలంగా, ఆరోగ్యంగా ఉండటంతో పాటు, అధికోత్పత్తిని ఇస్తుంది. గిరిజన తెగలకు చెందిన గణనాథ అనే రైతు గత ఐదు సంవత్సరాలుగా ఈ పద్ధతిని ఉపయోగించి అధికోత్పత్తిని సాధించాడుట.



**కాకర ఆకుల రసంతో పశువుల పుండ్లకు వైద్యం:**

పశువులకు దెబ్బలు, పుండ్లను అలాగే వదిలేస్తే అవి చీము పట్టి సెప్టిక్ అయ్యే ప్రమాదముందన్న విషయం రైతులకు విదితమే. ఒరిస్సాలోని తర్చర్ అనే గ్రామ ప్రజలు పశువులకు ఏదైనా దెబ్బ తగిలినా, పుండ్లు అయినా వెంటనే డాక్టర్ల వద్దకు వెళ్ళకుండా తామే సాంప్రదాయ వైద్యం ద్వారా నయం చేసుకుంటారు. ఆ గ్రామ ప్రజలు తాజా కాకర ఆకులను సేకరించి, వాటిని దంచి ఆ ముద్దను పశువుల పుండ్లు, గాయాలపై పూయటం ద్వారా అవి త్వరగా మానిపోవటం జరుగుతోంది. దీనివలన గాయాలు త్వరగా మానటమే కాకుండా, క్రిమి కీటకాలను కూడా చేరనివ్వకుండా నిరోధిస్తుంది. ముద్దగానే కాకుండా కాకర ఆకులను చేతితో నలిపి ఆ రసాన్ని గాయంపై వేస్తే కూడా గుణం కన్పిస్తుందట. ప్రకాష్ అనే రైతు ఈ పద్ధతిలో చాలా పశువులకు ఉపశమనం కలిగించాడు.



**నిమ్మజాతికి చెందిన 'కర్ణకాయ (దబ్బకాయ)' చెట్ల ఆకులతో పశువుల లో నులిపురుగుల నివారణ:**

ఒరిస్సా రాష్ట్రంలోని పూరి, అంగూల్, కలహంది ప్రాంతాల్లోని ప్రజలు కూడా దబ్బ (కర్ణ) కాయలను ఆహారంలో వాడుతారు. కానీ లక్ష్మీబెన్ (49 సం.) మహిళ ఈ చెట్ల ఆకులను పశువులలో నులి పురుగుల నివారణకు వాడుతుంది. ఆమె గుప్పెడు ఆకులను చేతితో పిండి, లేదా రోట్లో వేసి కొద్దిగా దంచి రసాన్ని తీస్తుంది. ఆ రసానికి



కొద్దిగా ఉప్పు కలిపి, 150 మి.లీ. నీటిలో కలిపి జ్యూస్‌ను తయారు చేసి పశువులకు తాగిపిస్తుంది. దీంతో పశువుల కడుపు శుభ్రపడి కడుపు నొప్పితో పాటు నులి పురుగులు కూడా నివారించబడి హుషారుగా తయారవుతాయి. ఈ పద్ధతిలో ఈమె ఎన్నో దూడలకు వైద్యాన్ని చేసింది.

**పత్తి, కూరగాయల పంటలలో చీడల నివారణకు :**

పత్తి, ఏ కూరగాయుల పంటలలోనైనా సరే చీడ పీడలు పట్టకుండా తాను చాలా సులువైన పద్ధతిని వాడుతున్నానని గుజరాత్ రాష్ట్రంలోని జూనాఘడ్ జిల్లా, మాల్యా తాలూకా నివాసి గీతాబెన్ కాంతిలాల్ సోలంకి చెప్తున్నారు. ఈమె తేలుకొండి కాయ చెట్టు ఆకులు, వేర్లను సేకరించి, నీడలో బాగా ఆరనిచ్చి, వాటిని పొడిచేసి, నీటిలో కలిపి ప్రత్తి పంట, కూరగాయల పంటలపై పిచికారి చేస్తుందట. తాను ఒక ఎకరా పొలంలోని పంటకి 500 గ్రా. పొడిని వాడుతానని చెపుతున్నారు. ఈ పద్ధతి వాడటం ప్రారంభించిన తర్వాత తన పత్తి, కూరగాయల పంటలలో చీడ పట్టడం బాగా తగ్గిపోయిందని చెపుతున్నారీమె.



**పొలాల్లో ఎలుకల నివారణకు మూలికలతో మందు :**


పొలాల్లో ప్రత్యేకించి ధాన్యం పండించే పొలాల్లో ఎలుకల బెడద ఎక్కువ. అవి పంటకు చాలా నష్టం కలుగజేస్తుంటాయి. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లా, ఉమర్‌పాడ తాలూకా నివాసి 'కన్సర్‌భాయ్



గజలాభాయ్ చౌదరి' అనే రైతు తాను ఎలుకల బాధ నుండి తప్పించుకోవటానికి మూలికలు వాడుతానని చెపుతూ తన పద్ధతిని ఈవిధంగా వివరించారు. ఆయన గచ్చకాయ గింజలు, ఇప్ప విత్తనాలు, జొన్నలు కలిపి ఒక్కొక్క దానిని సమాన మోతాదులో తీసుకుని వాటన్నిటిని కలిపి పొడి చేసి, తగినంత నీటిని చేర్చి చిన్న చిన్న గులికలు గా తయారు చేస్తాడట. ఈ గుళికలను ఎలుక బొర్ర లలో ఉంచుతానని, ఈ గులికల వాసన, రుచి నచ్చక ఎలుకలు పారిపోతాయని, తానీ పద్ధతి చాలా సంవత్సరాల నుంచి వాడుతున్నానని చెపుతున్నారు.

**ధాన్యం ఎక్కువ కాలం నిలువటానికి బిరియాని ఆకు:**

బీహార్ రాష్ట్రంలోని బక్సద్ జిల్లా, మొహల్లా సోనయ్‌పట్టి ప్రాంత నివాసి 'మురళీ శరణ్ సింఘ' ధాన్యం నిలువకి బిర్యాని ఆకు వాడుతానని చెప్తున్నారు. పప్పులు, ధాన్యం నిలువ చేయటానికి ముందు వెదురు గుమ్మిలో క్రింద బిర్యాని ఆకులు వేసి, వాటిపై ధాన్యాన్ని పోసి మళ్ళీ ఒకసారి మధ్యలో ఆకులు వేసి, ఆపైన మళ్ళీ ధాన్యం వేసి, పై



భాగంలో మళ్ళీ బిర్యాని ఆకులు పరిచి నిలువ చేస్తే ధాన్యాన్ని 7 నుండి 8 నెలల వరకు సురక్షితంగా కాపాడుకోవచ్చు అని చెపుతున్నారీయన. ఈ పద్ధతిలో ప్రత్యేకత ఏమిటంటే బిర్యాని ఆకు (తేజ్ పత్తా)ని వంటలో వాడిన తర్వాత కూడా శుభ్రం చేసి ఎండబెట్టి ధాన్యం నిలువ చేయటానికి వాడుకోవచ్చు. చాలా రకాల పంటలలో ఆకుముడత తెగులు పంటకు ఎంతో నష్టాన్ని చేకూరుస్తుంది. ఈ తెగులు ప్రత్యేకించి, చలికాలం, మేఘావృతమైనప్పుడు ఎక్కువగా సోకుతుంది. దీని నివారణకు గుజరాత్ రాష్ట్రం, సురేంద్రనగర్ జిల్లా, హన్వాడ్ తాలూకా, దేవీపూర్ గ్రామ నివాసి 'మహేష్ భాయ్ జయరామ్ భాయ్ లఖాత్రియా' గన్నేరు చెట్లను ఆశ్రయిస్తాడు. ఇది పూర్తి సేంద్రియ పద్ధతే అని చెపుతాడాయన. ఆయన రెండు కిలోల గన్నేరు ఆకులను తీసుకుని, మెత్తగా నూరి ముద్దచేసి, ఆ ముద్దను 5 లీటర్ల నీటిలో కలిపి ఐదారు రోజులపాటు మురగబెడ్తాడు. తర్వాత ఈ ద్రావకాన్ని కొద్దిసేపు మరిగించి, 150 మి.లీ. ఈ మరిగించిన ద్రావకంలో 15 లీటర్ల నీటిని కలిపి పంటపై ఆకులు క్రింద భాగానికి తగిలేలా పిచికారి చేస్తాడు. దీంతో ఆకుముడత తెగులు సమర్ధవంతంగా అరికట్ట బడుతుంది అంటారు. ఈ ద్రావకాన్ని మురగబెట్టేటపుడు గాలి పారకుండా మూత పెడితే త్వరగా మురిగి పోతుందట. ఈ ద్రావకం బూజు తెగులు కు కూడా బాగా పని చేస్తుంది అంటారు లఖాత్రియా.

**పంటలలో రసం పీల్చే పురుగుల నివారణకు:**



రసంపీల్చే పురుగు ఏ పంటకైనా సోకి చెట్టు ఆకులలోని రసాన్ని పీల్చేసి మొక్కలను నిర్వీర్యం చేసి అవి నశించి పోయేలా చేస్తాయి. వీటి నివారణకు గుజరాత్‌రైతు 'పరుషోత్తమ్ భాయ్' చక్కటి, తేలికైన ఉపాయం చెపుతున్నాడు. ఈయన చాలా కాలంగా తన పొలం లో ఇదే పద్ధతిని వాడుతున్నాడట. ఈయన వేపాకులు, మజ్జిగ తేటను ఉపయోగించి ఈ ద్రావకాన్ని తయారు చేసుకుంటాడు. వేపాకులను నీటిలో వేసి ఆ నీరు మూడవ వంతుకు వచ్చే వరకు మరగబెట్టి, 200 మి.లీ. ఆ కషాయాన్ని తీసుకుని, 1500 మి.లీ. మజ్జిగ తేటలో కలిపి పొలాలపై పిచికారి చేస్తే ఈ రసం పీల్చే పురుగు నుండి నివారణ పొందవచ్చు అని చెపుతున్నాడు.

**మీ చిట్కాలను 'పల్లెసృజన'కు తెలియజేయండి**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇటీవల సేంద్రియ వ్యవ సాయం బాగా అభివృద్ధి చెందుతోంది. ఈ విధానంలో మీరు కూడా ఏవైనా వినూత్న పద్ధతులను పాటించి, మీ పంటలను రక్షించుకున్న విధానం, మీ పశువులకు చేసిన వైద్య వివరాలను 'పల్లెసృజన'తో పంచుకోండి. వాటిని మన పత్రికలో ప్రచురిస్తాము. వాటిని ఇతర రైతులు కూడా ఆచరించి, తాము కూడా లాభం పొందుతారు. ఈ విధంగా మీరు అందించిన చిట్కాలు సమాజానికి ఎంతో ఉపయోగ పడటంతో పాటు, వారికి ఆర్థికంగా మానసికంగా లాభాలను చేకూరుస్తాయి. -ఎడిటర్

# సమస్యలకు ఆహ్వానం

'పల్లెసృజన' ఇంతవరకు సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు (ఇన్నోవేషన్‌లను) వెతికి, వెలుగులోకి తీసుకు రావడానికి స్వచ్ఛందంగా గత 18 సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నది. వాటివల్ల పునాది స్థాయి ఇన్నోవేటర్ల సృజనాత్మక శక్తి వెలుగులోకి రావటంతో పాటు, ఎంతోమందికి శారీరకంగా, ఆర్థికంగా, సమయ పరంగా ఎంతో లాభం చేకూరింది. అంతే కాక పునాది స్థాయి ఇన్నోవేషన్లు ఎన్నో అందుబాటులోకి రావటం, గ్రామాల్లోనే ఎంతోమందికి ఉపాధి లభించటం జరిగింది.

గత 18 యేళ్ళ ఈ ప్రయాణంలో పరిష్కారాలు వెతికిన అనుభవంతో సమాజంలో వున్న సమస్యలను కూడా వెతికి పల్లెసృజన కుటుంబంలో వున్న ఇన్నోవేటర్ల ద్వారా పరిష్కారాలు చేయిస్తే సమాజానికి ఇంకా లాభం చేకూరు తుందని భావించాం. ఈ ప్రయత్నంలో మీ సమస్యలను మీవద్దనుండి సేకరిం చాలని నిర్ణయించుకున్నాం.

గ్రామాల్లో మీరెవరైనా వ్యక్తిగతంగా లేదా నలుగురికీ సంబంధించిన ఏదైనా సమస్యకు పరిష్కారం వుంటే బావుంటుంది అనుకుంటున్నారా? ఐతే అటువంటి సమస్యలను క్రింద ఇచ్చిన వాట్స్ యాప్ నంబర్లకి పంపగలరు. ఎన్ని సమస్యలైనా పంపవచ్చు. పరిష్కారాలను మా ఇన్నోవేటర్ల సహాయ సహకారాలతో వెతికే ప్రయత్నాలను, వాటి ప్రగతిని మీకు 'పల్లెసృజన' పత్రిక ద్వారా తెలియజేస్తూ వుంటాము.

చుట్టూ ఉన్న సమాజంలోని కష్టాలను గమనించండి. ఆ కష్టాలను సంపూర్తిగా అవగాహన చేసుకొని వాటి నివారణకై సమాజంలో చర్చలు జరపండి. సరియైన పరిష్కారాన్ని ఇన్నోవేట్ చెయ్యండి. అది ప్రజలకు అందు బాటులో ఉండేట్లుగా, అవసరానికి తగ్గట్లుగా, వైవిధ్యానికి వాతావరణానికి తోడు చేసేట్లుగా ఉండాలి. ఇలాంటి ఇన్నోవేషన్లు ప్రజలకు చేరిస్తే ఈ దేశం నిజమైన ఆత్మ నిర్భరత ను సాధిస్తుంది. మీకు ఎటువంటి సాంకేతిక పరమైన అవసరాలున్నా'పల్లెసజన' ను సంప్రదిం చడానికి సంశయించకండి. సమస్య పరిష్కారానికి మీ ఆలోచనను తెలియజేసినా, అది కార్యరూపం దాల్చేలా చేద్దాం. -పల్లెసృజన.

వాట్స్ యాప్ నంబర్లు : బ్రిగేడియర్ గణేశం, 9866 00 1678, వీరరాఘవ రెడ్డి: 81257 99904 / 79890 38186



'హనీబీ నెట్‌వర్క్', 'పల్లెసృజన' ల ద్వారా వెలుగులోకి వచ్చిన

## 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్న సామాన్యులు

## Padmashri Awards

స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్



# సీరియల్ ఇన్నోవేటర్ "అబ్దుల్ ఖాదర్ నాదకట్టిన్" ను వరించిన 'పద్మశ్రీ'

- జమ్మలమడక శశిమోహన్




ఎన్ఐఎఫ్ జీవన సాఫల్య పురస్కారం - 2015




పద్మశ్రీ పురస్కారం - 2022

భారత ప్రభుత్వం తన పౌరులకు అందజేసే 'పద్మ' పురస్కారాలలో 3వ స్థానంలో ఉన్నది 'పద్మశ్రీ' పురస్కారం. ఇది సాధారణంగా వాంజ్మయం, విద్య, కళలు, శాస్త్రము, ఇంజనీరింగ్, వ్యాపారము, పరిశ్రమలు, సివిల్ సర్వీసు, ప్రజా సంబంధ వ్యవహారాలు, ఆటలు, వైద్యం మొదలైన రంగాలలో అత్యుత్తమమైన సేవలు అందించే వారికి ఈ పురస్కారం వరించేది. కానీ కొద్ది సంవత్సరాలుగా విధాన నిర్ణయాలు మారటం వలన పై అంశాలలోనే కాక, పునాది స్థాయిలో సృజనాత్మకతను ప్రదర్శించి, ప్రజోపకరమైన సేవలందించిన సామాన్యులను కూడా ఈ జాబితాలో చేర్చి అనేక మందికి 'పద్మశ్రీ' పురస్కారం అందజేయటం జరిగింది. ఇది గ్రామ స్థాయి ఇన్నోవేషన్లను ప్రోత్సహిస్తూ వారితో కలిసి మెలిసి పని చేస్తున్న అందరికి కూడా ఆనందదాయకమైన విషయం. మరియు ఇతరులకి కూడా స్ఫూర్తినిచ్చే అంశం.

ఈ నేపథ్యంలోనే కర్ణాటక రాష్ట్రానికి చెందిన "అబ్దుల్ ఖాదర్ నడకట్టిన్" గారికి 2022లో 'పద్మశ్రీ' పురస్కారం అందజేయడం జరిగింది. కర్ణాటక లోని ధార్వాడ్‌కు చెందిన అబ్దుల్ ఖాదర్ ఒక విధంగా అలుపు లేని, వరుస ఇన్నోవేషన్లు చేసే వ్యక్తి. ఈయన పేరిట దాదాపు 40 ఇన్నవేషన్లు ఉన్నాయి అంటేనే ఈయన సృజనాత్మకత, ప్రజలతో కలిసి మెలిసి వారి కష్టాలను తెలుసుకొని, వాటి పరిష్కారాలకై ప్రయత్నించే వ్యక్తి అని తెలుస్తోంది. దీంతో ఈయన కేవలం ఇన్నోవేటర్ గానే కాక, సంఘ సేవకుడుగా, పర్యావరణ వేత్తగా కూడా పేరు తెచ్చుకున్నాడు.

ఈయన 1953లో కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ్ జిల్లాలో గల 'అన్నిగెరి' గ్రామంలో ఒక సంపన్న రైతు కుటుంబంలో జన్మించారు. పదవ తరగతి వరకు చదువుకున్న తర్వాత తాను ఇంకా చదువుతాను అన్నా, ఈయన తండ్రి గారు నా వ్యవసాయ పనుల్లో సాయం చేద్దుగానిలే అని చదువు ఆపించేశాడు. అప్పటి నుంచి తండ్రికి వ్యవసాయం లోని అన్ని పనుల్లో సహాయం చేస్తూ, వ్యవసాయానికి సంబంధించి అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాడు.

ఈయన మొదటి ఇన్నోవేషన్ కూడా యాదృశ్చికంగా జరిగింది. వ్యవసాయ పనులు చేయాలంటే ఉదయమే లేవాలి. ఈయనకి ఆ అలవాటు లేదు. అందుకే తనను ఉదయమే నిద్ర లేపేట్లుగా ఒక అలారం గడియారానికి దారం చుట్టి దాని ఇంకొక కొసను నీళ్ళు నింపిన సీసాకు కట్టి సమయం జరుగుతున్న కొద్దీ గడియారం కీ తిరుగుతూ తను నిర్ణయించిన సమయానికి దారం బిగుసుకొని సీసాలోని నీళ్ళు ఒలికి తన ముఖంమీద పడి తనను నిద్ర లేపేటట్లు ఏర్పాటు చేసుకున్నాడు. దీనిని వాటర్ అలారం అని పేరు పెట్టి ఇదే తన మొదటి ఇన్నోవేషన్‌గా చెప్పుకొన్నాడు.

అబ్దుల్ ఖాదర్‌కి తన తండ్రి వద్దనుండి 60 ఎకరాల పొలం సంక్రమించింది. ఇది పూర్తిగా నీటి సదుపాయం లేకుండా కేవలం వర్షాధారంగా పండే మెట్ట భూమి. ముందుగా ఈయన దైవాదీనమైన వర్షాలను నమ్ముకుండా, తక్కువ నీటితో పని కానిద్దామనే ఉద్దేశ్యంతో





సాధారణంగా అందరూ వేసే పంటలు కాకుండా, మామిడి, సపోట, రేగి పళ్లు మొదలైన ఉద్యాన పంటలు వేసి, అంతర పంటగా మిర్చి వేసేవాడు. కానీ దానికీ సరిపోయేంత వర్షాలు రాకపోవటంతో ఈ ప్రయోగం విఫలమైంది. ఇలా కాదని, అప్పటికి తనకున్న పరిజ్ఞానంతో చింత చెట్లు చాలా తక్కువ నీటితో కూడా బ్రతక గలవు అని తెలుసుకొని ముందుగా 1600 చింత చెట్లు నాటాడట. దగ్గరుండి జాగ్రత్తగా చూసుకోవటంతో అవి బాగా పెరిగాయి. దీంతో ఉత్సాహం పుంజుకున్న ఖాదర్ మరో 1100 చెట్లు నాటాడు. దీంతో అతనికున్న భూమి అంతా చింతల తోపుగా మారిపోయింది. ఇప్పుడంటాడాయన తక్కువ నీటితో చింత చెట్లని పెంచవచ్చు అని కనుగొనడమే తన రెండవ ఇన్వెన్షను అంటాడు.

తనకున్న చింత చెట్లను కాపాడుకోవటం కోసం అనేక చర్యలు చేపట్టాడు. ముందుగా వర్షపు నీటిని నిలువ చేయటం కోసం 'ఫాం పాండ్'లను ఏర్పాటు చేసుకున్నాడు. ఉప్పు నీటితో కూడా చింత చెట్లను పెంచే పద్ధతి కనుగొన్నాడు. తర్వాత చింత కాయలు కోసే యంత్రము, చింత కాయలను వలిచే యంత్రం, ఊరగాయల కోసం వచ్చి చింతకాయలు కోయటము, వాటిని ఊరగాయగా చేసి అమ్మటం, పండు చింత కాయలను వలిచి, వేడి చేసి గుజ్జు తీసే యంత్రం, గుజ్జును నిలువ చేయడానికి భూగర్భంలో ట్యాంకులను ఏర్పాటు చేసుకున్నాడు. ఇంతే కాక, గుజ్జును అమ్మటానికి రకరకాల మార్గాలు, పద్ధతులు తెలుసుకొని, కనిపెట్టి దేశ విదేశాల్లో గుజ్జును అమ్మి మామూలుగా చింత రైతులు చేసేదానికన్నా అనేక రెట్లు ఎక్కువ వ్యాపారం చేసి లాభాలనార్జించాడు. వ్యవసాయానికి సంబంధించిన తన ఇన్నోవేషన్ యంత్రాలు, వస్తువులు, పరిశోధనలు కొనసాగించటానికి ఆయన 1975లోనే 'విశ్వసాహితి అగ్రికల్చరల్ రీసర్చ్ & ఇండస్ట్రియల్ రీసర్చ్ సెంటర్' అనే ఒక సంస్థను ప్రారంభించి, అనేక మందికి ఉపాధి, స్ఫూర్తి కలిగించిన ఘనత ఈయనదే. ఆ రోజుల్లో తనని 'చింత పిచ్చోడు' అనేవారని నవ్వుతూ చెబుతాడిప్పుడు. చింతతో తాను చేసినవన్నీ ఇన్నోవేషన్లే అంటాడాయన.

భారత దేశపు 'సైన్స్ & టెక్నాలజీ' శాఖకు అనుబంధంగా ఉన్న 'స్వయం ప్రతిపత్తి కలిగిన' "నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్" ముందు నుంచి కూడా అబ్దుల్ ఖాదర్‌కి చేయూత అందిస్తునే ఉంది. అనేకసార్లు ఈయన ఇన్నోవేషన్లకి బహుమతులు ఇవ్వటమే కాక,





2015లో తమ 8వ జాతీయస్థాయిలో పునాది స్థాయి మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో "జీవన సాఫల్య పురస్కారం"తో సత్కరించింది. గౌరవనీయులు అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు వీరికి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఆ సందర్భంలో పునాది స్థాయి శాస్త్రవేత్త అని పరిచయం చేయడం జరిగింది. దాంతో స్ఫూర్తి చెంది ఈయన ఆ పదానికి గౌరవ సూచకంగా ఎక్కడికి వెళ్ళినా చెప్పులు లేకుండానే వెళ్ళటం అలవాటు చేసుకున్నాడు. దాంతో ఈయనని 'బేర్ ఫుట్ సైంటిస్ట్' (చెప్పులు వేసుకోని శాస్త్రవేత్త) అని పిలవటం ప్రారంభించారు జనం.

ఈయన అనేక ఇన్నోవేషన్లలో ప్రముఖంగా చెప్పుకోదగ్గవి ....

- ఎద్దులతో లోతుగా దున్నే కొత్తరకం నాగలి.
- ట్రాక్టర్ రొటోవేటర్‌ను పదును పెట్టే యంత్రం.
- రకరకాల విత్తనాలు, వివిధ ఖచ్చితమైన దూరాలలో నాటడానికి ట్రాక్టర్ అనుసంధాన పరికరం.
- చెఱుకు నాటే పరికరం.
- కేవలం 5 కిలోల చెక్క ముక్కలు (చెక్కపేళ్లు) వాడి 20 మందికి సరిపడే వేడి నీళ్ళను కాచే బాయిలర్. ఇందులో నీళ్ళు 24 గంటల వరకు వేడిగానే ఉంటాయట!

తాను స్వతహాగా పూర్తి పేదవాడు కాకపోయినా, ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్టాలను తెలుసుకుంటూ, తాను అనుభవ పూర్వకంగా నేర్చుకొన్న పద్ధతుల ద్వారా వారి కష్టాలను తీరుస్తూ, వారికి అనేక ఉపాధి మార్గాలను చూపిస్తూ, తన మూలాలను మరిచిపోకుండా 'బేర్ ఫుట్ సైంటిస్టు'గా పేరు తెచ్చుకొన్న శ్రీ అబ్దుల్ ఖాదిర్ నడకట్టియన్ గారికి ఎన్ఐఎఫ్ వారు జీవన సాఫల్య పురస్కారం అందజేయటం, ఆపై భారత ప్రభుత్వం వారు 'పద్మశ్రీ' పురస్కారంతో 2022లో సత్కరించటం పునాది స్థాయి ఇన్నోవేటర్లకు విలువ కట్టలేని స్ఫూర్తినిస్తుంది అనటంలో ఆశ్చర్యం లేదు. మనతో సామాన్యంగా జీవిస్తూ, అద్భుత ఇన్నోవేషన్లను, అబ్దుల్ ఖాదర్ నడకట్టి పునాది స్థాయి ఇన్నో-వటర్లను సత్కరించుకోవడం మన సామాజిక బాధ్యత.

# ఎన్.ఐ.ఎఫ్. వారి ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ (ఫైన్ - 2023) పురస్కారాలు




ఎన్.ఐ.ఎఫ్. వారి జాతీయ ద్వైవార్షిక పునాది స్థాయి ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో విజేతలకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ **10** నుండి **13, 2023** వరకు రాష్ట్రపతి భవన్ లోనే జరిగిన "ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్ – **2023**)" ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో బహుమతులు పొందిన అనేక మంది ఇన్నోవేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన కొందరి వివరాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

## షోలా చెట్లను పలుచటి పొరలుగా ఒలిచే (కోసే) యంత్రం

జాతీయ మొదటి బహుమతి




### దీపక్ సర్దార్

సౌత్ 24 పరగణ, పశ్చిమ బెంగాల్

షోలా చెట్లను ఇండియన్ కార్క్ లేదా తెల్ల కార్క్ చెట్లు అని అంటారు. మెత్తగా, కార్క్‌లాగా ఉండే ఈ చెట్ల బెరడును పలుచని షీట్లుగా ఒలిచి, వాటితో పూలు, చెట్లు, ఆకులు, ముఖ్యంగా పూజకు సంబంధించిన అలంకరణ వస్తువులు ఎక్కువగా తయారు చేస్తుంటారు. తెల్లగా, తేలికగా స్పాంజిలాగా ఉండే వీటికి అనేక రంగులు వేసి, ఆకర్షణీయమైన రూపాలలో మలుస్తూ ఉంటారు.

పశ్చిమ బెంగాల్, ఒడిస్సా ప్రాంతాలలోని కళాకారులు పూజకు సంబంధించిన లేదా అలంకారానికి సంబంధించిన వస్తువులను ఈ షోలా చెట్ల పొరలతో రూపొందిస్తూ ఉంటారు. ఈ చెట్లను పొరలు పొరలుగా చీల్చటానికి చేతితో పని చేయటానికి వివిధ రకాల చిన్న చాకులను ఉపయోగిస్తూ ఉంటారు. ఇది చాలా నిదానంగా జరిగే ప్రక్రియ, కష్టమైంది కూడాను. ఈ సమస్యకి పరిష్కారంగా పశ్చిమ బెంగాల్ లోని 24 పరగణాకు చెందిన 27 సంవత్సరాల దీపక్ సర్దార్ మోటార్‌తో పని చేసే ఒక యంత్రాన్ని కనుగొన్నాడు. దీని సహాయంతో 10 నుండి 15 సెంటీమీటర్ల పొడవున్న షోలా చెట్టు దుంగలను ఇది పలుచని పొరలుగా సులువుగా వలిచి ఇస్తుంది. ఈ విధంగా గంటకి 400 షీట్లు తయారు చేసుకోవచ్చు. ఇదే పనిని చేతితో చేస్తే గంటకు 17



షీట్లు (పొరలు) మాత్రమే వచ్చేవి. దీని నమూనా యంత్రం తయారు చేయటానికి ఆయనకి 3 నెలలు పట్టింది. బొమ్మలు చేసే కళాకారులతో అనేక సూచనలు, సలహాలు తీసుకొన్న తరువాత ఈ ప్రస్తుత యంత్రం తయారైంది. దీనిని ఇంకా ఎంతో అభివృద్ధి చేసే అవకాశం ఉందని, అసలు ఈ యంత్రం తయారు చేయటానికి మా మామయ్య, ఎన్ఐఎఫ్ సభ్యులు ఎంతో సహకరించారని చెబుతూ త్వరలోనే పూర్తి స్థాయిలో పని చేసే యంత్రాన్ని తయారు చేస్తానని, దాని ఖరీదు దాదాపు 30 వేల రూపాయల వరకు ఉండవచ్చునని చెబుతూ, ఈ యంత్రం తయారు చేయటానికి అనేక భాగాలు తానే స్వయంగా డిజైన్ చేసుకొని చేతితో తయారు చేసుకున్నాను అని అన్నాడు. స్థిరీకరించిన సైజులలో భాగాలను తయారు చేసి సంతృప్తికరంగా పని చేసే నూతన యంత్రాన్ని త్వరలో తయారు చేస్తానని, దానివలన అనేక మందికి ఉపాధి లభిస్తుందని, ఎంతో సమయం ఆదా అవుతుందని అంటాడు దీపక్ సర్దార్.

షోలా చెట్ల దుంగలను పొరలుగా చేసే సమర్థవంత మైన యంత్రాన్ని రూపొందించి, అనేక మందికి ఉపాధితో పాటు అదనపు ఆదాయం చేకూర్చినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సంవత్సరంలో దీపక్ సర్దార్ కి జాతీయ స్థాయి ప్రథమ బహుమతినిచ్చి సత్కరించారు.

### ట్రాక్టర్ అనుసంధాన పరికరం ద్వారా వేరుశనగ కాయలు వలిచి, విత్తనాలను గ్రేడింగ్ చేసే పరికరం :

జాతీయ మొదటి బహుమతి

**కిషన్ లాల్ సుతార్**

బికనీర్, రాజస్థాన్



చాలామంది రైతులు వేరు శనగ కాయలను చేతితోనే వలిచి, గింజలు తీస్తూ ఉంటారు. కొన్ని యంత్రాలు వచ్చినా, వాటి వాడకం, అందుబాటు తక్కువ. వేరుశనగ కాయలను చేత్తో ఒలవటం అన్నది చాలా నెమ్మదిగా జరిగే ప్రక్రియ, చాలా ఖర్చు, మనుషులు అవసరం అవుతారు. దీనితో గింజల ధర పెరిగిపోతుంది. పర్యవసానంగా నూనె ధరా పెరుగుతుంది. దీనికి పరిష్కారంగా రాజస్థాన్ లోని బికనీర్కు చెందిన 40 సంవత్సరాల కిషన్ లాల్ సుతార్ కాయలను ఒలిచి, సైజుల వారిగా వేరు పరచి, గ్రేడ్లు నిర్ణయించటానికి సహాయకారిగా ఉంటుంది. దీనికై రైతు చేయవలసిందల్లా వేరుశనగ కాయలను ఒక బాణ లాంటి దాంట్లో నింపటమే. అదే ఎస్కలేటర్ పద్ధతిలో కాయలను పైకి తీసుకు వెళ్ళి గింజలను వలిచి, క్రిందకి వచ్చేటపుడు వాటిని వివిధ సైజుల జల్లెడల ద్వారా వేరుశనగ గింజలను వేరు చేయబడి గ్రేడు చేయబడి సిద్ధంగా చేతికి వస్తాయి. ఈ యంత్రం గంటకి 8 నుంచి 10 టన్నుల కాయలను ఒలిచేస్తుంది. ఈ యంత్రం గింజలు ఒలవటం, గ్రేడు చేయటంలో 98 శాతం సమర్థత తోను, గింజలను శుభ్రపరచటంలో 90 శాతం సమర్థత తోను పని చేస్తుంది. ఈ పరికరం ద్వారా చేతితో మనుషులు చేసే పనికన్నా త్వరగా, నాణ్యతతో విత్తనాలను తయారు చేసుకోవచ్చు. గ్రేడింగ్ కూడా చేసి ఇవ్వటం వలన వివిధ పరిమాణాల్లో గల విత్తనాలను విత్తనాలు వేయటానికి, ఆహార పదార్థాల్లో ఉపయోగిం చటానికి, ఇతర



అవసరాలకు తగిన గ్రేడ్లను ఉపయోగించుకోవచ్చు.

కిషన్ భాయ్ తన తండ్రి, సోదరునితో కలిసి నాలుగు సంవత్స రాల పాటు ఇటువంటి చిన్న చిన్న యంత్రాలను తయారు చేసుకుంటూ ఉండేవారు. ఒకసారి ఒక పెద్ద రైతు తనకి పెద్ద సైజు యంత్రం కావాలని కోరగా, ఒక సంవత్సర కాలం శ్రమించి ఈ యంత్రాన్ని రూపొందించ టం జరిగింది. ఇప్పటి వరకు ఈయన 550 చిన్న యంత్రాలను రూ. 70 వేల చొప్పున అమ్మగా, 150 పెద్ద యంత్రాలను (ట్రాక్టరుకు అనుసంధా నం చేసేవి) రూ. 3 లక్షలకి అమ్మటం జరిగింది. కొన్న వారంతా యంత్రాలు ఎటువంటి మరమ్మత్తులు అవసరం లేకుండా సమర్థవంతం గా పని చేస్తున్నాయని చెబుతున్నారు.

వేరు శనగ రైతుల ఖర్చు, శ్రమను తగ్గించటానికి సమర్థవంత మైన యంత్రాలను రూపొందించినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సంవత్సరంలో కిషన్లాల్ సుతార్ కి జాతీయ స్థాయి ప్రథమ బహుమతినిచ్చి సత్కరించారు.

### జి-విలాస్ పసంద్ జామ కాయలు :

జాతీయ మొదటి బహుమతి

**రాంవిలాస్ మౌర్య**

లక్నో, ఉత్తర ప్రదేశ్.



సాధారణంగా అన్ని పళ్ళు సంవత్సరంలో ఒక నిర్ణీత కాలంలో తప్ప సంవత్సరం పొడవునా లభించవు, పండవు. మనకు అనిపిస్తూ ఉంటుంది పళ్ళు సంవత్సరం పొడవునా దొరికితే బావుంటుంది అని. ఇలా ఆలోచించే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోకి చెందిన రాంవిలాస్ మౌర్య అనే 69 సంవత్సరాల జామ రైతు సంవత్సరం పొడవునా పండే జామ రకాన్ని రూపొందించాడు. దీనికి చాలా సంవత్సరాలు కష్టపడ వలసి వచ్చింది. అయినా సాధించి ఈ రకానికి తన పేరు కలిసి వచ్చేలా "జి-విలాస్ పసంద్" అని నామకరణం చేశాడు.

మామూలు పళ్ళలాగా కాకుండా, ఇవి ఒక్కో పండు 300 నుంచి 400 గ్రాముల బరువు వరకు తూగుతుంది. తాను 900 గ్రాముల తూకం కలిగిన పండ్లను కూడా పండించాను అని చెప్తాడు ఆయన. నాటిన 5 సంవత్సరాల తర్వాత ఒక్కో చెట్టు సంవత్సరానికి



సుమారు 50 నుండి 60 కిలోల పళ్ళను అందిస్తుంది. ఈ పళ్ళు మెత్తని గింజలతో, రసంతో కూడుకుని ఉంటాయి. మార్కెట్‌లో త్వరగా అమ్ముడు పోయి, కాలం కాని కాలంలో కూడా రైతుకు మంచి ఆదాయం తెచ్చిపెడతాయి.

రైతుల ఆదాయం గురించి మాట్లాడుతూ తాను రూపొందించిన ఈ రకం 'జి–విలాస్ పసంద్' పళ్ళు దాదాపు లక్షకు పైగా రైతులకు ఆదాయం పెంచిందని చెప్తూ తాను ఇచ్చిన రకం పెంచక ముందు వారికి చెట్టుకు 200 రూ. లు కూడా రాని పరిస్థితుల్లో ఇప్పుడు దాదాపు చెట్టుకు రూ. 2,000 నుండి 2,500 దాకా ఆదాయం లభిస్తోంది.

రాంవిలాస్ భాయ్ తన చుట్టుప్రక్కల రైతులకే కాక, దేశంలోని చాలా మంది రైతులకు తన మొక్కలను సరఫరా చేశాడు. సరఫరా చేయటంతోనే సరిపెట్టకుండా, వాటిని నాటడం, పెంచడంల కూడా సలహాలు ఇస్తూ ఉంటాడు. తాను లెక్కించలేదు కానీ, కొన్ని లక్షల చెట్లు సరఫరా చేయడం జరిగింది అన్నాడు.

జామ రైతులకి సంవత్సరం పొడవునా కాపును ఇచ్చే జామ రకం 'జి–విలాస్ పసంద్' రకాన్ని రూపొందించి, జామ రైతులని ఆర్థికంగా పునరుజ్జీవింప జేసిన రాంవిలాస్ మౌర్యకు ఎన్ఐఎఫ్ వారు తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సంవత్సరంలో జాతీయ స్థాయి ప్రథమ బహుమతిని ఇచ్చి సత్కరించారు.

## వయసు మీరిన జీడిమామిడి చెట్లకు కొత్త రకంగా అంటు కట్టే పద్ధతి:

జాతీయ మొదటి బహుమతి

### అనియమ్మ బేబి

కన్నూర్, కేరళ.



సాధారణంగా అంటు మామిడి చెట్లు, వయసు అయిపోయిన తర్వాత ఎంత కాలం నీరుంటే అంత కాలం వాటిని వాడుకొని తీసివేయడం జరుగుతుంది. కానీ కేరళలోని కన్నూర్‌కు చెందిన 55 సంవత్సరాల అనియమ్మ బేబి ఇటువంటి పాత చెట్ల నుండి కొత్తగా అంటు కట్టి వాటిని పునరుజ్జీవింప జేయటానికి రెండు పద్ధతులను కనుగొన్నారు. దీనితో ఒక చెట్టు ఉండగానే దాని సహాయంతో అనేక చెట్లని తయారు చేసుకోవచ్చు. ఈమె ఉపయోగించే ఒక పద్ధతి ప్రకారం భూమిపైకి వాలివున్న చెట్టు కొమ్మల కణుపుల వద్ద మంచి పోషకాలున్న ఎరువును కుప్పగా పోసి, తడి అందిస్తూ ఉంటే కొంత కాలానికి అక్కడ నుంచి వేర్లు పుట్టుకు వచ్చి, కొత్త చెట్టు తయారవుతుంది. విచిత్రమేమిటి అంటే ఈ కొమ్మలు భూమికి తాకనవసరం లేదు. కొంచెం పైకి ఉన్నా సరే వాటికి బరువైన రాళ్ళను కట్టి ఆ కొమ్మ భూమికి దగ్గరగా వచ్చేలా ఏర్పాటు చేస్తుంది.



రెండవ పద్ధతి పాత జీడిమామిడి చెట్టు వేర్లను పోక చెట్టు దుంగను ఒక దోనె లాగా చేసి, దానిలోనుండి జీడిమామిడి చెట్టు వేర్లు వెళ్ళే లాగా ఏర్పాటు చేసి, అందులో కొంత పోషకాలున్న ఎరువును వేసినట్లయితే కొంత కాలానికి ఆ వేరు నుండి కొమ్మలు పెరిగి అది ఒక కొత్త జీడిమామిడి చెట్టుగా తయారవుతుంది. అప్పుడు దాన్ని వేర్లవద్ద కత్తిరించి, మరోచోట నాటుతుంది.

ఈ విధంగా కొత్తగా మొలిచిన చెట్లకు పాత చెట్టుకుండే లక్షణాలతో పాటు, చీడపీడలను తట్టుకునే శక్తి ఉండటమే కాక, పెద్ద చెట్ల మధ్యన ఉండటం కారణంగా తుఫాను గాలులు వీచినా వీటికేమీ కాదు.

2021లో కేరళ తీరం తాకిన 'తౌక్‌తే' ఉప్పెన వచ్చినప్పటి నుంచి ఈమె తన జీడిమామిడి చెట్లను అంటు కట్టే పద్ధతిని విరివిగా ప్రచారం చేస్తోంది. ఈమె భర్త 'జాకబ్' మేము ఈ దేశంలో పుట్టినందుకు కృతజ్ఞతగా మావంతు సేవను చేయాలని నిర్ణయించు కున్నాము. వీలైనంత మంది జీడిమామిడి రైతులకి అనుభవంతో మేము నేర్చుకున్న సలహాలు, పద్ధతులను వ్యాపింప జేస్తున్నాము. వీలైనప్పుడల్లా ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్ళి ప్రత్యక్షంగా లేదా కార్యశాలల ద్వారా ఈ జ్ఞానాన్ని పంచుతున్నాము అని చెప్పారు.

పెద్దవి అయిపోయిన జీడిమామిడి చెట్లను పునరుజ్జీవింప జేయటానికి కొత్త పద్ధతులను కనుగొని జీడిమామిడి రైతుల జీవితాలలో కొత్త ఆశాకిరణాలు నింపిన అనియమ్మ బేబికి ఎన్ఐఎఫ్ వారు తమ 11వ ద్వైవార్షిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో 2023వ సంవత్సరంలో జాతీయ స్థాయి ప్రథమ బహుమతిని ఇచ్చి సత్కరించారు.

# ఆయుర్వేద జ్ఞాన మథనం

## తలలో 'పేలు' నివారణకు వైద్య చిట్కాలు


ఉమా మహేశ్వర రావు

తలలో 'పేలు' పడుతున్నాయని ఇటీవల చాలా మంచి నుంచి ఫోన్లు వస్తున్నాయి. వాటిని ఎలా నివారించాలో అర్థం కావడం లేదని ఎంతో మంది వాపోతున్నారు. ఈ పేలు సమస్య ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఎక్కువగా ఉంటోందని తెలుస్తోంది.

చిన్న పిల్లల తలలో పేలు ఎక్కువగా ఉన్నట్లయితే వారికి తీపి పదార్థాలను వీలైనంత తక్కువగా పెట్టడం మంచిది. పేలు సమస్య పోయిన తర్వాత మళ్ళీ యధావిధిగా తీపి పదార్థాలను తినవచ్చు.

తలలో పేలు ఉన్న వారికి మార్కెట్లో లభించే 'వస' కొమ్ములను తెచ్చుకుని దాన్ని మెత్తగా నూరి, కొద్దిగా నీటిలో వేసి ఆ నీటిని బాగా మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని తలకు పట్టించి, ఒక గంట తర్వాత స్నానం చెయ్యాలి. ఇలా రెండు మూడు సార్లు చేసినట్లయితే పేల సమస్య తీరిపోతుంది.

పైన చెప్పిన 'వస' చిట్కా పని చెయ్యనపుడు మార్కెట్లో 'పటిక' (దీన్నే కొందరు 'హలం' అని కూడా అంటారు) లభిస్తుంది. దాన్ని తెచ్చుకుని, కొద్దిగా పొడిగా చేసి, ఒక మట్టి మూకటి (పాత్రలపైన మూసేది) లో వేసి, వేడి చేసినట్లయితే అది కరిగి నీరుగా మారుతుంది. ఆ తర్వాత దాన్ని కొద్ది సేపు పక్కన ఉంచినట్లయితే అది మళ్ళీ గడ్డ కడుతుంది. ఆ గడ్డను తీసుకుని మెత్తటి పొడిగా చేసి, నీటిలో కలుపుకుని తలకు పట్టించి ఒక గంట తర్వాత స్నానం చేసినట్లయితే తలలోని పేలతో పాటు 'ఈపు'లు కూడా నశించి పోతాయి.

గ్రామాల్లోని వారువీటిని మేమెక్కడ తెచ్చుకోగలం అనుకుంటే మీకు సమీపంలో లభించే 'వేపకు, మిరియాలు, మెంతులు'తో పేలను నివారించుకోవచ్చు. గుప్పెడు వేపాకులను తీసుకుని అందులో 15 మిరియపు గింజలు, కొద్దిగా మెంతులు వేసి వాటిని రోట్లో వేసి మెత్తగా నూరినట్లయితే అది పేస్టులాగా తయారవుతుంది. ఆ పేస్టును తలకి పట్టించి, ఒక గంట తర్వాత కుంకుడు గింజలతో తల స్నానం చేసినట్లయితే పేలను నివారించుకోవచ్చు.

పైన చెప్పిన చిట్కాలను అన్నింటిని మూడు వారాల పాటు అంటే వారానికి ఒకరోజు చొప్పున మూడు పర్యాయాలు చేయవలసి ఉంటుంది.

**'కరోనా' సైడ్ ఎఫెక్ట్‌ల నుంచి ఉపశమనం పొందటానికి :**

ఇటీవల వచ్చిన 'కరోనా' బారిన పడిన వారిలో వాక్సిన్ తీసుకున్న, లేదా శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకొవాలని కొన్ని రకాల మందులు, స్వంత వైద్యాలు చేసుకున్న వారికి నాటి పరిణామాలకు ఇప్పుడు ఈ సంవత్సరం అధికంగా ఎండలు కాస్తున్నందు వల్ల సైడ్ ఎఫెక్ట్‌లు కనిపిస్తున్నట్లు చాలా మందికి ఇటీవల వస్తున్న రోగాలను బట్టి తెలుస్తోంది. ఎండాకాలం శరీరంలో నీటి శాతం తగ్గి పోతూ ఉంటుంది. ఇలా నీటి శాతం తగ్గినపుడు శరీరంలోని కొన్ని జబ్బులు బయటకు కనిపిస్తూ ఉంటాయి. అందులో చాలా మందికి గుండెకు, కిడ్నీలు, లివర్ లకు సంబంధించిన జబ్బులు రావటంతో వారంతా ఇప్పుడు వైద్యుల వద్దకు వెళుతున్నారు. ఎన్నడూ ఇలాంటి జబ్బులు లేని వారికి కూడా ఇవి వస్తున్నాయి అనటాకి ప్రధాన కారణం కరోనా సైడ్ ఎఫెక్ట్‌లే అని నిర్ధారణ అయింది.



దీనికి పరిష్కారంగా వారంలో రెండు రోజులు 'బూడిద గుమ్మడికాయ జ్యూస్' త్రాగాలి. జ్యూస్ చేసుకోవటం కుదరని వాళ్ళు బూడిద గుమ్మడి కాయ కూర లేదా 'హల్వా' చేసుకుని తినాలి. ఈ మూడింటిలో ఏవిధంగానైనా బూడిద గుమ్మడికాయ కడుపులోకి పోగలిగితే కరోనా సమయంలో మీరు తిన్న మందులకు సంబంధించిన రోగాలను కలిగిస్తున్న అవశేషాలన్నీ తొలగి పోతాయి.

బూడిద గుమ్మడికాయ లభించని వారు 'పైనాపిల్' పండును తిన్నా లేదా జ్యూస్ చేసుకుని త్రాగినా కూడా అదే ఫలితం లభిస్తుంది. ఇది కూడా దొరకని వాళ్ళు 'బొప్పాయి' పండును గింజలతో సహా తినటం లేదా జ్యూస్ చేసుకుని త్రాగినా కడుపులోని మలినాలను అన్నింటినీ బయటకు పంపే గుణం వీటి సొంతం.

అలాగే పై వైద్యాలు తీసుకుంటున్న సమయంలో, ఉదయం పూట సూర్య కిరణాలు శరీరాన్ని తాకేట్లుగా ఎండలో కూర్చున్నట్లయితే శరీరానికి అవసరమైన క్యాల్షియం, ఐరన్ బాగా లభిస్తుంది.

ఈ సైడ్ ఎఫెక్ట్‌లలో గుండె జబ్బు కలవారే ఎక్కువగా ఉన్నారు. కాబట్టి వారు ఒక వారం పది రోజుల పాటు రోజు విడిచి రోజు సొరకాయ (అనపకాయ) తొక్కతో సహా తీసుకుని జ్యూస్ లేదా కూర చేసుకుని తీసుకో గలిగితే గుండెకు రక్తాన్ని అందించే వాల్వ్‌లు బ్లాక్ కాకుండా చాలా వరకు నియంత్రిస్తుంది.

రోజూ తీసుకునే ఆహారంలో మనం అస్సలు పట్టించుకోని, తినకుండా వదిలేసే పదార్థాలు కొన్నింటిలో విపరీతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అవేమిటంటే 'గోరు చిక్కుడు', 'పొట్లకాయ', 'గోంగూర', 'పొన్నగంటి కూర', 'చుక్క కూర', 'గంగవాలి కూర'లు ప్రధానమైనవి. మనం నిత్యం ఆహారంలో 'కొత్తిమీర, పుదీన, కరివేపాకు'లను ఉపయోగిస్తూ ఉంటాము. వీటిని ఒక్కొక్కటి కాకుండా మూడింటిని కలిపి ఒకే కూర లేదా పచ్చడి లేదా ఇంకేదైనా ఆహారంలో ఉండేలాగా జాగ్రత్త తీసుకో గలిగితే లివర్, కిడ్నీలను కాపాడటంతో పాటు, గుండె మీద కూడా అదనపు భారం పడకుండా, స్వేచ్ఛగా రక్త ప్రసరణ చేసేలా గుండెను జాగ్రత్తగా చూసుకుంటాయి ఈ కూరలు. వీటితో పాటు, చిలకడ దుంపలు (గెన్సు గడ్డ), కంద, చేమ దంపలను కూడా ఆహారంలో తీసుకుంటూ ఉండటం మంచిది.

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం.: 94402 86854

# వర్షాకాలంలో ఆరోగ్యానికి వైద్య చిట్కాలు

'వామింట' అనే చెట్టు వర్షాకాలంలో తొలకరి వర్షాలకు విరివిగా లభిస్తుంది. ఈ చెట్టు కాయలు పెసర కాయల్లాగా ఉంటాయి, పూత లేత పసుపు రంగులో ఉంటుంది, చెట్టు కొమ్మలన్నీ జిగట (బంక) తో ఉన్నట్లు ఉంటాయి. ఆ చెట్టుపైన వాలిన దోమలు, రెక్కల పురుగులు ఇక అక్కడి నుంచి లేవలేక చెట్టుకు అతుక్కుపోయి, అక్కడే చనిపోతూ ఉంటాయి. ఈ మొక్కనే 'కుక్క వామింట' అని కూడా అంటారు. ఎందుకంటే పూర్వం కుక్క కాటుకు ఈ మొక్కతోనే వైద్యం చేసేవారట. అందుకే దీనికి కుక్క వామింట అనే పేరు వచ్చింది.

వర్షా కాలం నుండి శీతాకాలం పోయే లోపల కనీసం ఒక్కసారైనా ఈ ఆకులు, పూలతో కలిపి కూర వండుకుని తింటే మంచిదని పూర్వం వైద్యులు చెబుతూ ఉండేవారు. ఎందుకంటే ఈ వర్షాకాలంలో వచ్చే విష జ్వరాలకు ఇది విరుగుడుగా పని చేస్తుంది. జ్వరం వచ్చిన వాళ్ళు తింటే త్వరగా తగ్గిపోతుంది. జ్వరం రాని వాళ్ళు కూడా తిన్నట్లయితే ఈ వర్షాకాలంలో నీటి మార్పులు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే జ్వర లక్షణాలను రాకుండా కాపాడుతుంది. ఈ చెట్టు ఆకులు, పూలను సేకరించి, శుభ్రమైన నీటిలో బాగా కడిగి, కూర, సాంబారు, పులుసు కూరగా కూడా వండుకుని తినవచ్చు. ఇలా చేసినట్లయితే విష జ్వరాలే కాకుండా, వర్షాకాలంలో వచ్చే నీళ్ళ విరోచనాల నుండి కూడా కాపాడుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా బాగా పెరుగుతుంది. ప్రేవులు కూడా శుభ్రపడతాయి. అంతే కాదు ప్రేవుల్లో వుండే నులి పురుగులు ఏలిక పాములు కూడా మలం ద్వారా బయటకు వచ్చేస్తాయి. మల మూత్రాలు కూడా సాఫీగా వస్తాయి.

వర్షా కాలం వచ్చిన వెంటనే వాతావరణ మార్పుల వల్ల, గాలిలో ఉండే వైరస్‌ల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. తల కొంచెం భారంగా అనిపించడం, తుమ్ములు రావటం లాంటి అనేక రకాలుగా శరీరంలో సమస్యలు తలెత్తుతూ ఉంటాయి.

కొందరికి తలలో నీరు చేరి తల భారంగా ఉన్నట్లు అనిపిస్తూ ఉంటుంది. అందుకు కారణం తలలో నీరు చేరటమే. ఈ సమస్య నివారణకు 'వామింటాకు' చెట్టు సమూలం అంటే చెట్టు వేరు, కొమ్మలు, కాయలు, పూలతో సహా తీసుకుని, శుభ్రమైన నీటితో బాగా కడగాలి. ఆ తర్వాత ఆ ముక్కలను రోట్లో వేసి, మెత్తగా రుబ్బి, ఆ రుబ్బిన పేస్టును తలపైన ఒక బిళ్ళలాగా పెట్టి, దానిపైన ఒక మెత్తటి గుడ్డతో కట్టు కట్టాలి. అలా ఒక పది నిమిషాల తర్వాత ఆ పేస్టును పెట్టిన చోట కొద్దిగా మంట లాగా అనిపిస్తుంది. అప్పుడు దాన్ని తీసి, బయట పిండినట్లయితే అందులో నుండి నీరు బయటకు వస్తుంది. అంటే తల్లోని నీటిని ఇది లాగేస్తుందన్న మాట. ఇలా రెండు మూడు సార్లు చేసినట్లయితే తలలోని నీరంతా బయటకు వచ్చేసి భారంగా ఉన్న తల కాస్త తేలికగా అయి పోతుంది. ఈ చెట్టు నీరు తలలోనుండి బయటకు పోవటం వల్ల తుమ్ములు, దగ్గు, ఆయాసం, ఇతర రుగ్మతలు కూడా చాలా వరకు తగ్గిపోతాయి.



'వైద్య' కొమెర జాజి



వామింట మొక్క

**చింత చిగురు ఆరోగ్యానికి మంచిది:**

తొలకరి వర్షాలకు చింత చిగురు బాగా లభిస్తుంది. కాబట్టి ఈ చింత చిగురుతో పప్పు, చట్నీ, కూర వండుకుని తప్పక తినాలి. ఇలా చేసినట్లయితే వర్షాకాలంలో వచ్చే చాలా వరకు రుగ్మతలు నీళ్ళ విరోచనాలు, తుమ్ములు, జలుబులు, మల మూత్ర సమస్యలు లాంటి అనేక ఆరోగ్య సమస్యల నుండి విముక్తి పొందవచ్చు. పైగా చింత చిగురు ఆరోగ్యానికి చాలా మంచిది. కాబట్టి కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే చింత చిగురును ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో విరివిగా ఉపయోగించుకుంటే చాలా వరకు ఆరోగ్య సమస్యలను దరి చేరకుండా చూసుకోవచ్చు.

ఈ చింత చిగురును ఆహార పదార్థాల ద్వారా తీసుకోవటం వల్ల ఒంట్లో చేరిన చెడు నీరు మొత్తం బయటకు వచ్చేలా చేస్తుంది. గ్యాస్ట్రిక్, అజీర్తి సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో ఉండే పులుపు శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

ఈ వర్షాకాలంలోనే వేప కాయలు బాగా కాస్తాయి. వేప పండ్లు చెట్ల క్రింద విరివిగా లభిస్తూ ఉంటాయి. వాటిని సేకరించి రోజు కు రెండు మూడు వేప పండ్లను తిన్నట్లయితే ఆరోగ్యానికి, ముఖ్యంగా ఉదర సమస్యలకు చాలా బాగా పని చేస్తుంది. చిన్న పిల్లలకు కడుపులో నులి పురుగులు, ఏలిక పాముల లాంటి సమస్యలను వెంటనే దూరం చేస్తుంది. కాబట్టి ఈ వేప పండ్లను చిన్న పిల్లల నుండి పెద్ద వారి వరకు అందరూ రోజుకు రెండు మూడు పండ్లు తింటే చాలా మంచిది. ●



చింత చిగురు

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' కొమెర జాజి, ఫోన్ నెం.: 9908411700

# జాజి జ్ఞానం - వెయ్యి మొక్కల సంస్కృతం మరియు తెలుగులో పేర్లు

సంకలనం : కొమెర జాజి, పర్యావరణవేత్త

మనమందరము ప్రకృతిలో ఎన్నో మొక్కలను చూస్తుంటాము. వాటి పేర్లు కూడా చాలా మందికి తెలియవు. అందుకే మనకు ప్రకృతిలో కనిపించే వెయ్యి మొక్కల 'సంస్కృతం మరియు తెలుగులో' వాటి పేర్లను "పర్యావరణ వేత్త కొమెర జాజి" సేకరించడం జరిగింది. పాఠకుల సౌలభ్యం కోసం వాటిని ధారావాహికంగా ఇక్కడ ప్రచురిస్తున్నాము.

**- ఎడిటర్**

## మొక్కల పేర్లు

| వ.సం. | సంస్కృతం | | తెలుగు |
|---|---|---|---|
| 1. | అంకోలా | – | ఊడుగ చెట్టు |
| 2. | అంగార వృక్ష | – | గార చెట్టు |
| 3. | అంజనీ | – | అల్లి చెట్టు |
| 4. | అంజీర | – | అంజీర |
| 5. | అంత్ర పాచక | – | మనుబాల |
| 6. | అంబాష్ట | – | బొద్ది చెట్టు |
| 7. | అంబుదఫల | – | తొగరు చెట్టు |
| 8. | అంబు ప్రసాద | – | ఇందుప గింజలు |
| 9. | అకార కారభ | – | అక్కల కర్ర |
| 10. | ఆగత్యా | – | అవిసె చెట్టు |
| 11. | అగరు | – | కృష్ణాగరు |
| 12. | అగ్ని మన్థ | – | నెల్లి |
| 13. | అగ్ని ముఖి | – | జీడి గింజలు |
| 14. | అగ్ని శిఖ | – | పొత్తి దుంప |
| 15. | అట రూష | – | అడ్డ సరము |
| 16. | అతంత్రి | – | కాపీ చెట్టు |
| 17. | అతసీ | – | అవిసె చెట్టు |
| 18. | అతి బలా | – | తుత్తురు బెండ |
| 19. | అతి విషా | – | అతి వస |
| 20. | అజగంధా | – | వాయింట చెట్టు |
| 21. | అనంత | – | పాల సుగంధి |
| 22. | అనం నాసా | – | అనాస పండు |
| 23. | అపామార్గ | – | ఉత్తరేణి |
| 24. | అఫిన | – | నల్లమందు |
| 25. | అభయ | – | కరక్కాయ |
| 26. | అమరవల్లి | – | పాచితీగ |
| 27. | అమృతఫల | – | అమృత ఫలము |
| 28. | అమృతవల్లి | – | తిప్పతీగ |
| 29. | అమృతోపహిత | – | ఫిరంగి చెక్క |
| 30. | అరణ్య జీర | – | అడవి జీలకర్ర |
| 31. | అరణ్య వాస్తుక | – | దొగ్గలి కూర |
| 32. | అరలు | – | దుందిలపు చెట్టు |
| 33. | అరలు | – | దుందిలపు చెట్టు |
| 34. | అరుణా | – | అతివస |
| 35. | అర్క | – | జిల్లేడు |
| 36. | అర్కా పుష్పక | – | కోర పాలకూర |
| 37. | అర్క వల్లభ | – | మంకెన చెట్టు |
| 38. | అర్జున | – | తెల్లమద్ది |
| 39. | అల్ప దహన | – | అగ్ని వేంద్రపు చెట్టు |
| 40. | అవల్గుజ | – | కారుగచ్చ చెట్టు |
| 41. | అశఓక | – | అశోక చెట్టు |
| 42. | అశ్మరిఘ్న | – | ఉలిమిడి చెట్టు |
| 43. | అశ్వ కర్ణిక | – | ఏపె చెట్టు |
| 44. | అశ్వగంధ | – | పెన్నేరు చెట్టు |
| 45. | అశ్వఘాతుక | – | గన్నేరు చెట్టు |
| 46. | అశ్వర్థ | – | రావిచెట్టు |
| 47. | అసన | – | వేగిస చెట్టు |
| 48. | అస్తి సంహారిక | – | నల్లేరు |
| 49. | అక్షోక | – | అక్రోటు |
| 50. | అకల్లక | – | అక్కల కర్ర |
| 51. | ఆకాశవల్లి | – | పాచితీగ |
| 52. | ఆతాపి ఫల | – | సీతాఫల చెట్టు |
| 53. | ఆత్మ గుప్తా | – | పెద్దదూల గొండి |
| 54. | ఆదిత్య వల్లి | – | మాండుక బ్రహ్మి |
| 55. | అమలిక | – | మామిడి చెట్టు |
| 56. | అమ్రగంధ | – | కస్తూరి పసుపు |
| 57. | అమ్లపీలు | – | పుల్ల గోంగూర |
| 58. | ఆమ్ల లోనికా | – | పుచి చంచలి |
| 59. | ఆమ్లిక | – | పుల్ల బచ్చలి |
| 60. | అరగ్వధ | – | రేల చెట్టు |
| 61. | అర్జట | – | ఆదొండ చెట్టు |
| 62. | ఆర్త గళ | – | ములు గోరంట చెట్టు |
| 63. | ఆర్శోఘ్న | – | అడవి కంద |
| 64. | ఆవర్తని | – | నులిదడ చెట్టు |
| 65. | అస్ఫోట | – | అడవి మల్లి |
| 66. | ఇంగీదీ | – | గార చెట్టు |
| 67. | ఇందీవర | – | కలువ దుంప |
| 68. | ఇంద్ర ద్రుమ | – | నల్లమద్ది చెట్టు |
| 69. | ఇంద్ర యవ | – | కొడిసెపాల చెట్టు |
| 70. | ఇంద్ర వారుణి | – | వెర్రి పుచ్చ చెట్టు |

**(సశేషం)**

# స్పందన

ఇటీవల 'పల్లెసృజన' కార్యాలయాన్ని కర్నూలు జిల్లా, గూడురుకు చెందిన రైతు 'చిన్న నాగిరెడ్డి' గారు సందర్శించడం జరిగింది. పల్లెసృజన రైతుల కొరకు చేస్తున్న సేవలు, వెలుగులోకి తెస్తున్న ఇన్నోవేషన్ల గురించి ఈ పత్రికా వ్యవస్థాపక సంపాదక వర్గ సభ్యులు వీరరాఘవ రెడ్డి గారి ద్వారా తెలుసుకుని కర్నూలు నుండి ఇక్కడికి రావటం, ఇక్కడ ప్రదర్శిస్తున్న ఇన్నోవేషన్లను, నూతన వ్యవసాయ పద్ధతులను, రైతులకు పెట్టుబడిని తగ్గించేందుకు పల్లెసృజన ద్వారా వెలుగులోకి వచ్చిన ఇన్నోవేషన్లు ఎంతగా సహాయ పడుతున్నాయో తెలుసుకుని ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేయటం జరిగింది. క్రియేటివ్ మైండ్స్ ప్రతినిధి సుభాష్ అందించిన పల్లెసృజన ముద్రించిన ఇన్నోవేషన్ల క్యాటలాగును చూసి, వారికి కావలసిన వాటిని టిక్ చేసి, వీటి విలువను గురించి చెప్పండి, నేను వీటిని కొని ఉపయోగించి, మా గ్రామాల ప్రజలకు పరిచయం చేస్తాను అన్నారు. పల్లెసృజన తో దాదాపు 5 గంటల సమయం గడిపి, ఇక్కడి వివరాలను పూర్తిగా తెలుసుకుని, తాను ఇన్ని రోజులు ఇటువంటి సంస్థను చూడలేదు. మా మిత్రుడు భాస్కర రెడ్డి ద్వారా వీరరాఘవ రెడ్డి అనే ఒక గొప్ప వ్యక్తి పరిచయం అయ్యాడు అని ఆనందిస్తుంటే, అతని ద్వారా 'బ్రిగేడియర్ గణేశం' గారిని పరిచయం చేసి, ఆ ఆనందాన్ని ఇంకా రెట్టింపు అయ్యేలా చేసినందుకు వారికి కృతజ్ఞతలు. ఇంతటి మహత్తర కార్యాన్ని నిర్వహిస్తున్న గణేశం గారు ఎంతో ఉన్నతమైన వ్యక్తి అని, దేశ సైన్యంలో 'బ్రిగేడియర్' లాంటి ఉన్నత అధికారిగా కొన్ని వేల మంది సైనికులకు అధిపతిగా వున్న గణేశం గారు ఇంత నిరాడంబరంగా ఉండి, తెలుగు రాష్ట్రాల రైతాంగం కోసం ఇంతటి సేవలను అందించే వ్యక్తిని ప్రత్యక్షంగా చూసే భాగ్యం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు.

నాగిరెడ్డి గారు పల్లెసృజన కార్యక్రమాలను తెలుసుకోవటం, ఇన్నోవేషన్లను పరిశీలించడమే కాకుండా, గ్రామాల్లో రైతులు పూర్వం ఎలా తమ పనులు చేసుకునే వారు, ప్రస్తుతం వారి పని తీరులో ఎలాంటి మార్పులు వచ్చాయి, వ్యవసాయంలో నాటికి నేటికి ఉన్న తేడాలను వివరిస్తూ, నాడు ఉన్న మంచి – చెడులను, నేడు ఉన్న కేవలం చెడు పరిస్థితులను వివరిస్తూ వాటిని ఎలా అధిగమించాలి, యువతను వ్యవసాయం వైపుకు ఎలా మళ్ళించాలి లాంటి విలువైన సూచనలను అందజేశారు. నాగిరెడ్డి గారు సందర్శించడాన్ని బట్టి చూస్తే, పల్లెసృజన గురించి, అది చేస్తున్న, అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్న వారు ఇక్కడికి తప్పక వెళ్ళాలి అని తీరుబాటు చేసుకుని మరీ విచ్చేయటాన్ని చూస్తుంటే మేము పడుతున్న శ్రమను కూడా మరచిపోయి, ఇంకా మంచి కార్యక్రమాలు చెయ్యాలని మమ్మల్ని ప్రేరేపిస్తున్నారు ఇటువంటి వ్యక్తులు. ఇలాంటి వ్యక్తులు గ్రామాల్లో పల్లెసృజన జ్ఞానాన్ని వారికి అందించటానికి బాగా కృషి చేస్తారు అని మా అభిప్రాయం. ఇలాంటి పెద్ద రైతులు చెప్పిన, చేసిన పనులను మిగతా రైతులు తప్పక అవలంభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి వారి వల్ల వ్యవసాయ రంగంలో, గ్రామాల్లో మంచి చైతన్యం వస్తుందన్నది పల్లెసృజన అభిప్రాయం.

78 సంవత్సరాల వయసులో ఉన్న రైతు పల్లెసృజన కార్యాలయానికి వచ్చి, ఇక్కడి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి, మీరు చేసే సేవలో నావంతు కర్తవ్యంగా వీటిని రైతాంగానికి తెలియజేసే కార్యక్రమంలో తప్పక తోడ్పాటును అందిస్తాను అని హామీ ఇస్తూ, పల్లెసృజన కుటుంబ సభ్యులను తన ఆశీస్సులు అందజేసినందుకు వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి వాళ్ళు పల్లెసృజనకు తోడు చేస్తుంటే ఇక ఎదురేముంటుంది. ఈ కార్యక్రమాలు ఇంకా ద్విగుణీకృత ఉత్సాహంతో కొనసాగుతునే ఉంటాయి.

– 'పల్లెసృజన' కుటుంబం


## FORM IV

***Statement about ownership and other particulars about newspaper (PALLE SRUJANA)***

| | | | |
|---|---|---|---|
| 1. | Place of publication | : | **102, Vayupuri, Sainikpuri Post,** Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094, Teelangana |
| 2. | Periodicity of its publication | : | **Bi-Monthly** |
| 3. | Printer's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | Indian |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094, Telangana |
| 4. | Publisher's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094, Telangana |
| 5. | Editor's Name | : | **J. Seshi Mohan** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 2-1-513/2, Nallakunta, Hyderabad - 500 044. |
| 6. | Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | | |

I, **P. GANESHAM**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date28-02-2017

**Signature of Publisher**

పల్లెసృజన

pallesrujana.org

# పంటలకు విలువను జోడించే ఉత్పత్తులను తయారు చేసే యంత్రం (ఫ్రూట్ ప్రాసెసర్)



ఇన్నోవేటర్
ధర్మవీర్ కాంబోజ్
హర్యానా




- వ్యవసాయ పంటలైన టమోట, క్యారెట్, ఉసిరి, అలోవీర, దాదాపు అన్ని రకాల పండ్లను నేరుగా మార్కెట్‌కు తరలించకుండా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తే ఎన్నోరెట్ల లాభాలను గడించవచ్చు.
- రోజాపూలు, అశ్వగంధ లాంటి ఔషధ పంటలకు కూడా ఉప ఉత్పత్తులను తయారు చేయవచ్చు.
- మంచంలోని వారికి అవసరమైనవన్నీ టీవీతో సహా అందుబాటులో వుంచే ఏర్పాట్లు చేయబడ్డవి.
- యంత్రం తీసుకున్న వారికి శిక్షణ కూడా ఇవ్వబడును.
- 7 లీటర్లు, 20 లీటర్లు మరియు 50 లీటర్ల సామర్థ్యం గల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి.
- చిన్న, సన్నకారు రైతులకు, గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు చాలా అనువైనవి.



**PALLE SRUJANA**

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

#77, Vayupuri, Sainikpuri Post,
Secunderabad-500094.
Phone : 040-49253096, 9652801700
email : president@pallesrujana.org
www.pallesrujana.org

---




# మొక్కల ఎదుగుదలతో పాటు జింకలు, అడవి పందుల నుండి రక్షణ

## రెండింటికీ ఒకే మూలికా మందు



ఇన్నోవేటర్
తుల్లూరి నర్సింహారావు
ఖమ్మం జిల్లా, తెలంగాణ.

- కొండ ప్రాంతాలకు సమీపం లోని పొలాల్లో పంటలకు జింకలు, అడవి పందుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుంది.
- ఒక్కోసారి పంటలపై ఎంత మోతాదులో ఎరువులు, ఎన్ని రకాల మందులు పిచికారి చేసినా మొక్కల్లో ఎదుగుదల కనిపించదు.
- ఈ రెండు పనులను ఏక కాలంలో చేసే అద్భుత మూలికా పురుగు మందు.
- కేవలం మూలికలతో తయారైన ద్రావణం కాబట్టి పంటలకు, మనుషులకు ఎటువంటి కీడు జరగదు.
- పంట ఎదుగుదలతో పాటు, అధిక పూత, దిగుబడి వచ్చేలా కూడా చేస్తుంది.
- పంటపై రెండు మూడుసార్లు పిచికారి చేస్తే చాలు జింకలు, అడవి పందులు అటువైపు కూడా రావు. వచ్చినా, మందు ప్రభావం వల్ల పొన్నిబైట నుంచే చూసి, వెనక్కి వెళ్ళిపోతాయి కనీసం తాకవు.
- ఈ ద్రావణాన్ని ఉపయోగించిన రైతులు చాలా బాగా పని చేస్తోంది అని కితాబు ఇచ్చారు.
- ఏ పంటపైన అయినా ఉపయోగించుకోవచ్చు.
- కొన్ని ప్రాంతాల్లో పంటలపై కోతులు కూడా దాడులు చేస్తున్నాయన్న రైతుల కోరిక మేరకు వాటి రక్షణకు ప్రయోగాలు జరుగుతున్నాయి.








వివరాలకు సంప్రదించండి
పల్లెసృజన
77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-40253096, సెల్ : 9652801700
E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org

హనీబీ


ఇన్నోవేషన్ల కొరకు సంప్రదించండి :
వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904
సుభాష్ చందర్, ఫోన్ : 9652801700

PALLE SRUJANA Telugu Bi-monthly May - June 2024 RNI No. TELTEL 2012/74620


# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?


ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే












పల్లెసృజన సభ్యులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. సభ్యులుగా చేరాలనుకున్నవారు చందా కట్టి, మీ చిరునామాను స్పష్టంగా 9866001678 కి పంపడం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-40253096

లేదా నేరుగా ఈ బ్యాంక్ లో జమ చేయండి.

**M/s Pallesrujana, Canara Bank, Sainikpuri, Secunderabad.**
**SB A/c No. 30232200019150, IFS Code : CNRB0013023**

లేదా

"Phone Pe"
no 9866 00 1678

QR code for Phone Pe

**సభ్యత్వ వివరాలు (ఒక సంవత్సరానికి)**

| వివరములు | వ్యక్తిగతం | లైబ్రరి |
|---|---|---|
| మామూలు పోస్టు ద్వారా | 200/- | 1000 |
| రిజిష్టరు పోస్టు ద్వారా | 320/- | 1120/- |

'గూగుల్ పే/ ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9652801700 నెంబరుకు లేదా ఈ క్యుఆర్ కోడ్ ద్వారా పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్స్‌యాప్‌లో పంపండి.